# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




నైతిక విలువలు పాటించండి...ఓటీటీలకు కేంద్రం వార్నింగ్ 2


విజయవాడ | సంపుటి:13 | సంచిక:257 | శుక్రవారం | ఫిబ్రవరి 21, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana






# వీరు అధికారులేనా.. లేక ఇంకేదయినా అనొచ్చా...!!

2

కథనాలు వస్తే కూల్చుతారని
బెదిరిస్తారా ..
కట్టడాలు నిర్మాణము కళ్ళకు
కనిపించ లేదా...
ఆనాడు కళ్ళకు గంతలు కట్టుకున్నారా...
ఈ నాడు కళ్ళు తెరుచుకున్నారా...
దర్గా భూముల్లో నిర్మాణాల దారి
తెలియడం లేదా...
ఓహో అక్కడ ఇంకా చిమ్మ
చీకట్లు ఉన్నాయా...
లేఖ పచ్చ నోట్ల కట్టలు
అడ్డుపడుతున్నాయ..
అదనపు అంతస్తు వేస్తే ఆర్భాటం
చేస్తారా..

అబద్దాల వాయిస్ విని అక్కడ
అడ్డగోలుగా కూలగోడతారా..
అక్కడేమైన వింత కనిపించిందా..
కట్టడానికో నీతి ఎవరు నేర్పారు..
మీ అవినీతికి అడ్డు అదుపూ ఉండదా..
ప్రజల రక్తాన్ని జలగల్లా లాగేస్తారా..
ఇదేనా మీ చిత్తశుద్ది.. వృత్తి ధర్మం...
ఫిర్యాదు ఐడి వెనక్కి తీసుకోవాలని
ఆవేదన కలిగిస్తుంటే..
తిలా పాపం తలా పిరికెడు అన్నట్టుగా..
గంధం నే మరిపిస్తున్న మురళి
కృష్ణుడు...
వీరి అక్రమాలకు కట్టడాలు కాపురాలు
కూడా కూలిపోతుంటే..

అనుమతులు ఉన్నాయని అడిగితే ఆ
సమాధానం వింటే...!!
ఇంత అన్యాయపులేల అమ్మా
పరమేశ్వరి...
ఓ అమ్మ ఇన్ని అనూహ్య మలుపులేల ?
ఓ లీలామయ మీ మాయలే వేరయా..
మీ పేరుకు సార్థకత చేసుకున్నావయ్యా
వీరి హయాంలో ఎన్ని ఘోరాలు
చూడలో ఈ బెజవాడలో..
భవానిపురం షెడ్ ల లీలలే వేరయా...
కమిషనర్ గారు మీకు సలామ్
కొట్టాల్సిందే...
ఏమిటీ నిర్మాణాలు... ఎందుకింత
అక్రమం



## కృష్ణ..కృష్ణా.. ఇవేమి కట్టడాలు..

-నీ కలికాలపు కట్టడాల
కాగితాలే వేరుగా...
-మీ విధానాలు చూస్తుంటే
భవానిపురం బెదిరిపోతుందే...
-కొండల్లో అనకొండ విన్యాసాలు
చూస్తుంటే
-కనక దుర్గమ్మ కూడా కదిలి
వస్తుందేమో...
-మీ అనూహ్య మలుపులకు
అదరహో అనాలా వద్దా...?
-పరమేశ్వరి మాటలు వింటుంటే
పాపం కదా అనిపిస్తుంది...

-దర్గా భూముల్లో దారి తప్పిన
నిర్మాణాలు...
-ఐరన్ యార్డ్ లో ఎన్ని
వింతలో గా...
-అన్ని తెలిసినా మాయ
చేస్తున్నవా ...
-మీ లీలలు మాయలే వేరయా...
-మురళి మోహన మీకు సలామ్..
-భవానిపురం కట్టడాలు
చూడతరమా...

వచ్చే సంచికలో పూర్తి వివరాలు..









## కేంద్ర జల్‌శక్తి మంత్రితో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ భేటీ!

న్యూఢిల్లీ:డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశం మంచిగా జరిగిందని సీఎం చంద్రబాబు తెలిపారు. పోలవరం ఎడమ, కుడి కాలువల నిర్మాణానికి చేసిన ఖర్చును రీయింబర్స్‌మెంట్ చేయాలని కోరినట్లు తెలిపారు. ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని విన్నవించినట్లు తెలిపారు.గోదావరి నుంచి 200 టీఎంసీల వరద నీటిని బనక చెర్లకు తరలించే లక్ష్యంతో చేపట్టిన పోలవరం - బనకచెర్ల లింక్ ప్రాజెక్టుకు మద్దతు కోరినట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రాన్ని కరవు రహితంగా మారుస్తుందని తెలిపారు. 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. పరిశ్రమలకు 20 టీఎంసీల నీటిని ఈ ప్రాజెక్టు ద్వారా కేటాయించవచ్చని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ భేటీ అనంతరం చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు.







## ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం

### - ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ, ఎన్‌డీఏ ప్రముఖులు హాజరు

న్యూఢిల్లీ:ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకురాలు రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా గురువారం ప్రమాణం చేయించారు. ఢిల్లీ మంత్రులుగా పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మంజిందర్ సిర్సా, రవీందర్ ఇంద్రాజ్, కపిల్ మిశ్ర, పంకజ్ కుమార్ సింగ్ ప్రమాణస్వీకారం చేశారు.ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా సహా పలువురు కేంద్రమంత్రులు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఇతర ఎన్‌డీఏ నేతలు హాజరయ్యారు.రేఖా గుప్తా ఢిల్లీకి నాలుగో మహిళా సీఎంగా సేవలు అందించనున్నారు. గతంలో సుష్మా స్వరాజ్ (బీజేపీ), షీలా దీక్షిత్ (కాంగ్రెస్), ఆతిశీ (ఆప్) ముఖ్యమంత్రులుగా పనిచేశారు. అలాగే బీజేపీ నుంచి సుష్మా స్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్ తర్వాత ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఐదో మహిళగా రేఖా గుప్తా నిలిచారు.

మిగతా 2లో

## నాంపల్లి కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి ..మూడు కేసులపై విచారణ

2



డిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రమాణస్వీకార కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆయన కాషాయ వస్త్రధారణలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు... ఈ క్రమంలో ఆయనతో ప్రధాని మోదీ సరదాగా ముచ్చటించారు.

## 9 నెలల్లో ఒక్క కనెక్షన్ ఇవ్వలేదు: జివిరెడ్డి


### ఏపీ ఫైబర్ నెట్ ఉన్నతాధికారులపై చైర్మన్ వేటు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



అమరావతి: కూటమి ప్రభుత్వంలో అన్ని శాఖల్లో పురోగతి ఉంది. కానీ మా సంస్థలో అసలు పురోగతి లేదని ఎపి ఫైబర్ నెట్ ఛైర్మన్ జివిరెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ఫైబర్ నెట్ ఐఎఎస్ ఎండి దినేష్ కుమార్ పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 9 నెలల్లో ఒక్క కనెక్షన్ ఇవ్వలేదని, రూపాయి ఆదాయం కూడా రాలేదన్నారు. 78 వేల కి.మీటర్ల ఆప్టిక్ ఫైబర్ ఉందని, రోజూ ఏదో ఒక సమస్య వస్తూనే ఉందని చెప్పారు. ఐఎఎస్ దినేష్ ఒక్కరోజు కూడా నెట్ వర్క్ పెంచే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. దీంతో పాటు ఫైబర్ నెట్ విషయంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని జివిరెడ్డి దుయ్యబట్టారు.

## భారత్‌లో మరెవర్నో గెలిపించేందుకే ఆ నిధులు



2

## పర్యావరణం, అటవీశాఖలు నాకు ఇష్టం

- నిబద్ధతతో బాధ్యతలు నిర్వహిస్తున్నా: పవన్ కల్యాణ్
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోంది
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నాం
- మీడియాతో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిట్‌చాట్



న్యూఢిల్లీ:రాష్ట్రంలో మూడు పార్టీల నేతలు సమన్వయంతోనే కలిసి ముందుకు వెళుతున్నామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. రాష్ట్రాన్ని జగన్ అప్పుల కుప్పగా మార్చడం వల్లే అనేక ఆర్థిక ఇబ్బందులు వచ్చాయన్నారు.

ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమ లు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామ న్నారు.మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన పవన్ వెన్ను నొప్పి కారణంగానే రాష్ట్రంలో జరిగిన కొన్ని ముఖ్యమైన భేటీలకు హాజరు కాలేకపోయానని వెల్లడించారు. ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోందని తెలిపా రు.

మిగతా 2లో

ప్రజాభూమి

## నైతిక విలువలు పాటించండి...ఓటీటీలకు కేంద్రం వార్నింగ్

న్యూఢిల్లీ : ఇండియాస్ గాట్ టాలెంట్ (ఐజీఎల్) కార్యక్రమంలో రణ్‌వీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఐటీ రూల్స్ లోని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను ఓటీటీలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు ఎ రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలని ఆదేశించింది. సమాచార , ప్రసార మంత్రిత్వశాఖ గురువారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియా లోని అశ్లీల , అసభ్యకరమైన కంటెంట్‌లపై ఫిర్యాదులు అందాయి.ఐటీ రూల్స్ లోని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను సామాజిక మాధ్యమాలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించే ఏ కంటెంట్‌ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలి ' అని ఆ ప్రకటనలో పేర్కొంది. ఐజీఎల్‌లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూ ట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు నమోద య్యాయి. వాటిపై ఇటీవల యూట్యూబర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ క్లబ్ చేయాలని ఓ పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణలో భాగంగా సుప్రీం కోర్టు అల్హాబాదియా వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేసింది.

# వీరు అధికారులేనా...లేక ఇంకేదయినా అనొచ్చా...!!!

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

నవ్విపోదురుగాక నాకేల సిగ్గు అన్న చందాన నాలుగు రూపాయల కోసం నడివీదిలో నమ్మిన సిద్ధాంతాన్ని,న్యాయాన్ని అంగడి సరుకు చేస్తున్న అధికార యంత్రాంగాన్ని చూస్తే అసహ్యంగా చూస్తున్నారు ఆయా ప్రాంత ప్రజలు.విశాల మైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆడుగుకొక అన్యాయం వీధి వీధికోక నీతి కట్టడానికొక కథ లు అల్లుతూ కక్కుర్తి కి ఏమాత్రం వెనుకాడకుండా కాసుల కోసం కించిత్ ఆలోచన కూడా చేయని కార్పొరేషన్ అధికారుల కవ్వింపు చర్యలు చూస్తుంటే కాండ్రిచ్చి ఉమ్మేస్తే తప్పవుతుంది గా అన్న ఆవేదన చెందుతున్నారు అక్కడి ప్రజలు.ఇంతటి నీచమైన వ్యవస్థ లో బెజవాడ నగరంలో ని భవానిపురం ప్రజలు ఉన్నారని అనుకుంటేనే...

"ఔను నిజం, ఔను నిజం
ఔను నిజం, నీవన్నది,నీవన్నది, నీవన్నది,నీవన్నది నిజం, నిజం!లేదు సుఖం, లేదు సుఖం,లేదు సుఖం జగత్తులో!బ్రదుకు వృథా, చదువు వృథా,కవిత వృథా! వృథా, వృథా!మనమంతా బానిసలం,గానుగలం, పీనుగలం!వెనుక దగా, ముందు దగా,కుడి యెడమల దగా, దగా!మనదీ ఒక బతుకేనా?కుక్కల వలె, నక్కల వలె!మనదీ ఒక బతుకేనా?సందులలో పందులవలె!నిజం సుమీ, నిజం సుమీ,నీవన్నది నిజం సుమీ!బ్రతుకు ఛాయ, చదువు మాయ,కవిత కరక్కాయ సుమీ!లేదు సుఖం, లేదు రసం,చేదు విషం జీవఫలం!జీవఫలం చేదువిషం,చేదు విషం, చేదు విషం!
ఔను నిజం, ఔను సుమా,ఔను నిజం నీవన్నది!నీవన్నది, నీవన్నది,నీవన్నది నిజం, నిజం"అన్న సిరివెన్నెల సీతారామ శాస్త్రి కవిత గుర్తు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతయినా వుందని పిస్తుంది. ఎందుకయ్యా ఇంతటి ఆవేశపూరిత కథనాలు అనుకోవచ్చు కొంతమంది అజ్ఞానులు.ఇది ఆవేశం కాదు పేద వాడి ఆవేదన అని అర్ధమవుతుంది అక్కడి వాస్తవ పరిస్థితి చూస్తే. ప్రజాస్వామ్యం లో కొన్ని పరిస్థితుల కారణంగా కొంత వెసులుబాటు ఉంటుంది.ఆ అవకాశం అన్ని వేళల్లో అన్ని పనులకు వర్తించదు.కానీ భవానిపురం డివిజన్ లో కోటీశ్వరుడి కట్టడానికికొక నీతి గూడు కోసం నిర్మాణం చేసే కట్టడానికొక నీతిని చూపించడమే ఈ అధికారులకు నీతి ఉందా లేదా అన్నది నిశితంగా పరిశీలిస్తే అట్లే అర్ధమవుతుంది.ఒక నిర్మాణం జరుగుతున్నప్పుడు ఆ నిర్మాణం సరైనదా కాదా అని కథనం వస్తే సరియైనది అయితే అన్ని అనుమతులున్నాయని బహిర్గతం చేయాలి అలా కాదంటే కొంత వెసులుబాటు ఇచ్చి కార్పొరేషన్ సొమ్ము జీతాల రూపం లో తీసుకున్నందుకు కొంత సర్దుబాటు చేసైనా తప్పులు సరిదిద్ది ప్రయత్నం చేయాలి. కానీ ఇక్కడ అలా జరగడం లేదే... కట్టడం అక్రమమా సక్రమమా అని కథనం వస్తే సంబంధిత నిర్మాణ దారున్ని కంగారు పెట్టి కట్టడాలు కూల్చుతామని కాగితాలు ఇస్తామంటూ కవ్వింపు చర్యలకు దిగి ఆ కథనాలు రాకుండా మీరే చూసుకోవాలని కలహాలు సృష్టించే పనికి వీరు దిగజారి పోతున్నారంటే వీరు అధికారులేనా లేక ఇంకేదయిన పేద పదం వాడితే సమాజం హర్షించదనే ఆత్మాభిమానం ఉంది కాబట్టి ఇలా అనాల్సి వస్తోంది. సరే మంచిది.కథనాలు వస్తే కూల్చడానికి వెళితే ఏ ఏ కథనాలకు ఎన్నెన్ని కట్టడాలు కూల్చారో ఆ అవినీతి అధికారుల దగ్గర కాగితాలు ఉన్నాయా అంటే అంతా తూచ్.దర్గా భూముల్లో దర్జాగా అక్రమ కట్టడాలు వెలుస్తుంటే అక్కడి కట్టడాలదారులు ఇచ్చే నోట్ల కట్టలతో వీరి కళ్ళకు గంతలు గట్టుకుని కూర్చున్నారా అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొంత కాలంగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అబద్దాల వాయిస్ లు ఎడిట్ చేసిందే అసత్యపు రాతల వెనుక ఉన్న పలుకుబడి ఉంటే కన్నాలు వేయకుండా అలా పలుకుబడి లేక పోతే కన్నాలు కాదు పూర్తిగా తొలగించెంత పని చేస్తున్న విధానాలను చూసి వీరి కరెప్షన్ ఏ స్థాయిలో ఉందో ఒక సామాన్యుడిని అడిగిన చెబుతాడు. గతంలో గంధం ప్రసాద్ చేసిన అక్రమాలు మరిచిపోతారేమో అనుకుంటూ ఉంటున్న సందర్భంలో అంత కంటే ఇంకా ఎక్కువ అవినీతి పనులు అక్కడ జరుగుతుంటే ఆవేదన చెందుతున్నారు ప్రజలు.ప్రజల రక్తాన్ని చెమట గా మార్చి చెల్లిస్తున్న పన్నులతో ప్రభుత్వం నడుస్తుంటే ఆ ప్రజల రక్తాన్ని జలగల్లా లాగేస్తున్న ఈ అవినీతి జలగలలను కట్టడి చేయలేని స్థితిలో కార్పొరేషన్ కమిషనర్ ఉన్నారా అన్న అనుమానం కలుగుతోంది. నేషనల్ హైవే కు దగ్గర గా ఓ భారీ వ్యాపార సముదాయం దానిక వెనుక ఓ పెద్ద భవనం నిర్మాణం జరుగుతుంటే దానిపై అదనపు అంతస్తు వేస్తోంటే దానీపై చర్యలు తీసుకున్నామని అంటే ఆ వివరాలు కూడా ఇవ్వలేని దయనీయ స్తితిలో ఉన్నారంటేనే ఆ పరమేశ్వరి అంత రార్ధం అర్థమై పోయి ,ఈ అనూహ్య మలుపులు ఎటు తిరుగుతున్నాయో తెలుస్తుంది. దీనిని బట్టి చూస్తే భవాని పురం షెడ్ ల లీలలు ఆ లీలామయుడికే తెలియాలంటూ తెలియ జేస్తున్నారు అక్కడి ప్రజలు. ఇలాంటి ఘోరమైన వ్యవస్థ లో బెజవాడ కార్పొరేషన్ ఉందా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# భారత్‌లో మరెవర్నో గెలిపించేందుకే ఆ నిధులు

వాషింగ్టన్ : భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి అమెరికా ప్రభుత్వం అందజేసే 21 మిలియన్ డాలర్లను ఇక నుంచి నిలిపివేస్తున్నట్టు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశం ప్రస్తుతం వివిధ వర్గాల్లో చర్చనీయాంశమైంది. నిధులు నిలిపివేతపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరోసారి స్పందించారు. ఈ మేరకు గత బైడెన్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. భారత్‌లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఉద్దేశించిన 21 మిలియన్ డాలర్ల నిధులతో అక్కడున్న 'మరెవరి' గెలుపు కోసమో బైడెన్ పనిచేశారని ఆయన ఆరోపించారు. మియామీలో నిర్వహించిన ఎఫ్ఐఐ ప్రైయారిటీ సదస్సులో ట్రంప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ , నిధుల అంశాన్ని ప్రస్తావించారు. భారత్‌లో ఓటింగ్ శాతం కోసం మనం ఎందుకు 21 మిలియన్ డాలర్లను ఖర్చు చేయాలి ? అని ప్రశ్నించారు. భారత్‌లో మరెవర్నో గెలిపించేందుకు బైడెన్ ప్రభుత్వం ప్రయత్నించినట్టు అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని భారత ప్రభుత్వానికి తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. అదే కీలకమైన ముందడుగు అవుతుందని వ్యాఖ్యానించారు.
తాను అధ్యక్షునిగా కాకముందు అమెరికా నిధులు ఎక్కడికి వెళ్తుండేవో ఆయన కొన్ని ఉదాహరణలు చెప్పారు." రష్యా దాదాపు 2 మిలియన్ డాలర్లను మనదేశంలో ఖర్చు చేసిందంటే అది పెద్ద ఒప్పందం. 21 మిలియన్ డాలర్లు భారత్ ఎన్నికలకు, బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితిని బలోపేతం చేయడానికి 29 మిలియన్ డాలర్లు, ... ఆసియా బాగానే ఉంది. మనం వారికి డబ్బు ఇవ్వాల్సిన అవసరం లేదు. " అని ట్రంప్ పేర్కొన్నారు. ఇవి కేవలం కొన్ని నిధులకు సంబంధించిన సమాచారమే. ఈ జాబితా చాలా పొడవు ఉంది.ఓడిపోయుంటే నా జీవితం దారుణంగా ఉండేది ...ట్రంప్
2024 అధ్యక్ష ఎన్నికల్లో తాను ఓడిపోయి ఉంటే తన జీవితం దారుణంగా ఉండేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం తనతో అత్యంత దారుణంగా వ్యవహరించిందని ఆరోపించారు. మియామీలో నిర్వహించిన ఓ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటూ జీవితం గడిపే పరిస్థితి వచ్చి ఉండేదన్నారు. తాజా ఎన్నికల్లో ఓడిపోయి ఉంటే తర్వాత పోటీ చేసేందుకు చాలా ధైర్యం కావాలని, మరో ప్రశ్నకు బదులిచ్చారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్‌పై ట్రంప్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలకు ముందు ట్రంప్ పోర్న్ స్టార్‌కు హష్ మనీ కేసుతో సహా పలు క్రిమినల్ , సివిల్ కేసులు ఎదుర్కొన్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత ఆయనపై ఉన్న రెండు ఫెడరల్ కేసుల నుంచి ఊరట లభించింది. ఇటీవల హష్ మనీ కేసులో న్యూయార్క్ న్యాయమూర్తి షరతులు లేని డిశ్చార్జిని వర్తింప చేశారు.

## నాంపల్లి కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి ..మూడు కేసులపై విచారణ

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-



నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో రిజర్వేషన్లపై మాట్లాడిన కేసులో కోర్టుకు రేవంత్‌రెడ్డి కోర్టుకు హాజర్యయ్యారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డిపై బేగంబజార్ పీఎస్‌లో, నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో, మెదక్ జిల్లా కౌడిపల్లి పీఎస్ పరిధిలో మొత్తం 3 కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు.రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతి వర్మ అన్నారు. తదుపరి విచారణను ప్రజాప్రతినిధుల కోర్టు వచ్చే నెల 23కి వాయిదా వేసింది.

# వంద ఎలుకలు తిన్న పిల్లి కాశీ యాత్రకు వెళ్లినట్లుంది

**- జగన్ వ్యవహారంపై మంత్రుల ధ్వజం**
**-వైఎస్ జగన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రులు**
**- మిర్చి యార్డులో జగన్ రౌడీయిజం చేశారన్న మంత్రి అనగాని**
**- ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన జగన్‌ను చట్ట ప్రకారం శిక్షించాలని ధ్వజం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రజల్లో సానుభూతి కోసం ప్రయత్నాలు: ఎమ్మెల్యే హోదాలో జగన్ జైలుకు వెళ్లి బల ప్రదర్శన చేశారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. ఎన్నికల కోడ్ ఉన్నా గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లి రైతులను మోసగించే ప్రకటనలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు వైఎస్సార్సీపీ వాళ్లు మిర్చి యార్డుకు వెళ్లి అక్కడ ధ్వంసం చేసి ఇప్పుడు భద్రత కావాలని అడుగుతున్నారని అన్నారు.

ఒక వైపు బట్టలు విప్పుతామని పోలీసులను బెదిరించిన వైఎస్సార్సీపీ నేతలు, గవర్నర్ వద్ద ఫిర్యాదు చేసి ప్రజల్లో సానుభూతి కోసం ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సానుభూతి కోసం జగన్ డ్రామా ఆడుతున్నారని మంత్రి అన్నారు. రాష్ట్ర ఇమేజ్‌ను చంద్రబాబు మళ్లీ నిర్మిస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

ఇప్పటికైనా బాధ్యతాయుతంగా నడుచుకోండి: వంద ఎలుకలు తిన్న పిల్లి ప్రాయశ్చిత్తం కోసం కాశీ యాత్రకు వెళ్లినట్టుంది జగన్ రెడ్డి వ్యవహారశైలి అని మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. మందుల సరఫరాదారులకు వెయ్యి కోట్లకు పైగా బకాయిలు పెట్టి వెళితే కూటమి ప్రభుత్వం చెల్లించిందన్న విషయం తెలీదా అని ప్రశ్నించారు. బకాయిలు పెట్టి, మందుల సరఫరాను ఆపి, పేదల ఆరోగ్యంతో ఆడుకున్నది వైఎస్సార్సీపీ ప్రభుత్వం కాదా అని నిలదీశారు. మీరు గతంలో కమిషన్లకు పరిమితమైతే, అప్పులు చెల్లించి, పరిస్థితుల్ని చక్కదిద్ది, సంక్రమంగా మందుల్ని సరఫరా చేసి, పేదల్ని ఆదుకుంటోందని కూటమి ప్రభుత్వమేనని వెల్లడించారు. ప్రజారోగ్యం పట్ల మీకు చిత్తశుద్ధి లేనందునే ప్రజలు దారుణంగా తిరస్కరించాక కూడా బుద్ధి రాలేదని మండిపడ్డారు. అసత్య ప్రచారాలు మాని ప్రజలు అలాంటి తీర్పు ఎందుకిచ్చారో ఆత్మ విమర్శ చేసుకోండన్నారు. ఇప్పటికైనా బాధ్యతాయుతంగా నడుచుకోండని హితవుపలికారు.

వంశీ చేసిన అరాచకాలకు శాశ్వతంగా జైల్లోనే: రైతుల గురించి మాట్లాడే అర్హత పులివెందుల ఎమ్మెల్యే జగన్‌కు లేదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మండిపడ్డారు. జగన్ రైతు ద్రోహి అన్న ఆమె, ఉనికి కోసం మాత్రమే జగన్ రాజకీయాలని విమర్శించారు. వంశీ చేసిన అరాచకాలకు శాశ్వతంగా జైల్లోనే ఉంటారని మాజీమంత్రి సుజయ్ కృష్ణ రంగారావు తెలిపారు. పోలీసులు అన్ని ఆధారాలతోనే వంశీని అరెస్టు చేశారన్నారు.

వంశీ ఆగడాలు తెలిసే జగన్ అతడిని జైల్లో పరామర్శించారని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు దర్యాప్తు చేసేందుకు సిబ్బంది కూడా సరిపోవట్లేదని అన్నారు. వైఎస్సార్సీపీకి జైలు పక్షులు కొత్తకాదన్న సుజయ్ కృష్ణరంగారావు, రానున్న రోజుల్లో 90 శాతం వైఎస్సార్సీపీ నేతలు జైల్లోనే ఉంటారని వెల్లడించారు.

మిర్చి యార్డులో జగన్ రెడ్డి రౌడీయిజం: రైతుల పేరు చెప్పి మిర్చి యార్డులో రౌడీయిజం చేసిన జగన్ రెడ్డి ఇప్పుడు భద్రత పేరుతో సానుభూతి నాటకాలు ఆడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి గుంటూరులో బల ప్రదర్శన చేసి రైతులను ఇబ్బంది పెట్టిన జగన్ రెడ్డిని చట్టప్రకారం శిక్షించాలన్నారు. వైఎస్సార్సీపీ కార్యకర్తల వీరంగం కారణంగా ప్రజల్లో వ్యతిరేకత రావడంతో ఇప్పుడు భద్రత పేరుతో కొత్త నాటకానికి తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిపాలకుడిగా అట్టర్ ఫ్లాప్ అయిన జగన్ రెడ్డి, నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్ర పోషించడంలోనూ ఘోరంగా విఫలమౌతున్నారని విమర్శించారు. నిబంధనలకు అనుగుణంగా జగన్ రెడ్డికి భద్రత ఉందని, ఆయన భద్రతను తగ్గించిందేమీ లేదని తెలిపారు.

జగన్‌కు ఏం భద్రత తగ్గింది: జగన్‌కు ఏం భద్రత తగ్గిందని వైఎస్సార్సీపీ నేతలు గవర్నర్‌ను కలిశారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్‌కు ఎలాంటి భద్రత తగ్గించలేదని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వారికి ఎన్నికల కోడ్ ఉల్లంఘించకూడదనే విషయం తెలీదా అని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా వ్యవస్థల్ని నాశనం చేసి ఎప్పుడూ లేనంత అధ్వానంగా పరిపాలన చేశారని విమర్శించారు. చంద్రబాబు ఇంటి గేటుకు తాళ్లు కట్టిన రోజులు, ఎమ్మెల్యేని దాడికి పంపిన రోజులు గుర్తుకు రాలేదా అని మంత్రి గొట్టిపాటి నిలదీశారు. 7 వేల రూపాయల ఎంఎస్‌పీ ఫిక్స్ చేసిన జగన్‌కు మిర్చి రైతుల వద్దకు వెళ్లే అర్హత ఎక్కడుందని మండిపడ్డారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చి సంవత్సరమైనా జగన్ బుద్ధి మారలేదు, ఇప్పటికైనా వైఖరి మార్చుకోవాలన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇంకా అసత్యాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలనుకోవటం తగదని హితవు పలికారు.

యార్డులో ఉన్న బస్తాలు దొంగతనం: అధికారంలో ఉన్నప్పుడు జగన్ రాజారెడ్డి రాజ్యాంగం నడిపారని మంత్రి బాల వీరాంజనేయస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్ ఎన్ని పుస్తకాలు పెట్టుకున్నా ఇబ్బంది లేదని, ప్రజాస్వామ్య విలువల్ని కాపాడుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం కూడా జగన్‌లా సొంత రాజ్యాంగం నడిపితే ఆయన అడుగు కూడా బయటకు పెట్టలేరని అన్నారు. ఎన్నికల కమిషన్‌ని దిక్కరించి జగన్ గుంటూరు మిర్చి యార్డ్‌కి వెళ్లి, తనకి భద్రత లేదని డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ వెళ్లిన సమయంలో మిర్చి యార్డులో ఉన్న మిరపకాయల బస్తాలు కూడా దొంగతనం చేశారని తెలిపారు.

జగన్ భద్రతపై వైఎస్సార్సీపీ నేతలు గవర్నర్‌కు ఫిర్యాదు చేయటంపై మంత్రి సుభాష్ స్పందించారు. జగన్ ఒక ఎమ్మెల్యే మాత్రమే అని, ఆయన ప్రతిపక్ష నేత కాదని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ఉందన్న కనీస అవగాహన కూడా లేకుండా శాంతిభద్రతల సమస్య సృష్టించారని విమర్శించారు. ఆయన జైలు యాత్రలు చేస్తూ అందులోని ఖైదీలను ఫ్యాన్స్‌గా చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరామర్శించడానికి వంశీ గొప్పవాడు కాదని, వైఎస్సార్సీపీ నేతలు తప్పులు చేసినా తానున్నాను అనే భరోసా జగన్ ఇస్తున్నారని ధ్వజమెత్తారు.

అధికారుల బట్టలు విప్పుతామంటూ వ్యాఖ్యలు చేయటం జగన్ మానసిక స్థితిని సూచిస్తోందని మండిపడ్డారు. జగన్‌కు మంచి వైద్యం చేయించాలని ఆయన సతీమణి భారతిని కోరుతున్నట్లు చెప్పారు. ప్రజలు ఓటు వేసి గెలిపించిన వైఎస్సార్సీపీ నేతలకు ప్రజా సమస్యలు పట్టటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే వారంతా జైళ్లకు, జైలు యాత్రలకు వెళ్తున్నారని ఎద్దేవా చేశారు.

# ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం

మొదటిపేజీ తరువాయి



అలాగే దేశంలో విభిన్న పార్టీల నుంచి సీఎం పదవి చేపట్టిన 18వ మహిళగా రేఖా గుప్తా ఉన్నారు. మరోవైపు, రేఖా గుప్తాకు కేంద్ర ప్రభుత్వం జెడ్ కేటగిరీ భద్రత కేటాయించింది. అతిశీ సీఎంగా ఉన్న సమయంలో ఆమెకు కూడా జెడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించింది.

**రేఖా గుప్తా రాజకీయ ప్రస్థానం**

1974 జులై 19న హరియాణాలోని జుల్నాలో జన్మించారు రేఖా గుప్తా. ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్ రామ్ కళాశాలలో బీకాం పూర్తి చేశారు. 1992లో ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించిన ఆమె 1995-96లో ఢిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగానూ సేవలు అందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్ సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్ర పట్టా పుచ్చుకున్నారు.

కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు.1998లో మనీశ్ గుప్తాను రేఖా గుప్తా పెళ్లి చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలుపొందారు. అనంతరం దక్షిణ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆర్ఎస్ఎస్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి. సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్‌బాగ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన 50 ఏళ్ల రేఖా గుప్తాకు దిల్లీ సీఎం పగ్గాలు అప్పగించింది బీజేపీ అధిష్ఠానం.

# ఏడుగురిలో కేవలం ఇద్దరిపై మాత్రమై క్రిమినల్ కేసులు లేవు

## అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్

న్యూఢిల్లీ : ఢిల్లీలో గురువారం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన ఏడుగురిలో కేవలం ఇద్దరిపై మాత్రమై క్రిమినల్ కేసులు లేవని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) గురువారం పేర్కొంది. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా సహా ఐదుగురిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, వారిలో ఇద్దరు బిలియనీర్లుగా ఉన్నారని తెలిపింది. ఢిల్లీఅసెంబ్లీ ఎన్నికలకు ముందు మంత్రులు సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా ఎడిఆర్ ఈ నివేదికను రూపొం దించింది.నివేదిక ప్రకారం.. ఏడుగురిలో ఐదుగురు (71శాతం) తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించగా, మరో ఇద్దరు (29 శాతం) బిలియనీర్లుగా ఉన్నారు. వీరిలో ఆసిష్ సూద్ తీవ్రమైన క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు.

మొత్తం ఆస్తుల విలువ రూ.248. 85 కోట్లుగా ప్రకటించిన రాజౌరీ గార్డెన్ నియోజకవర్గానికి చెందిన మన్జీందర్ సింగ్ సిర్సా అత్య ధిక ఆస్తులు కలిగిన మంత్రిగా నిలిచారు. కర్వాల్ నగర్ నియోజకవర్గానికి చెందిన కపిల్ మిశ్రా అత్యల్ప ఆస్తులు కలిగిన మంత్రిగా నిలిచారు. ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ.1. 06 కోట్లుగా అఫిడవిట్‌లో పేర్కొన్నారు.ఏడుగురు మంత్రుల సగటు ఆస్తులు రూ.56. 03కోట్లుగా నివేదిక పేర్కొంది. అఫిడవిట్ ప్రకారం .. మంత్రులంతా అప్పులు ఉన్న ట్లు పేర్కొ న గా, పర్వేష్ సాహిబ్ సింగ్ అత్యధికంగా రూ.74.36కోట్ల అప్పులను కలిగి ఉన్న ట్లు తెలి పారు.

ఆరుగురు మంత్రులు (86శాతం) గ్రాడ్యుయేట్ స్థాయి లేదా అంతకంటే ఎక్కు వ విద్యార్హతలు కలిగి ఉన్నట్లు ప్రకటించగా, ఒక మంత్రి మాత్రం 12తరగతి మాత్రమే పూర్తి చేశారు.

# పర్యావరణం, అటవీశాఖలు నాకు ఇష్టం

మొదటిపేజీ తరువాయి

పర్యావరణ, అటవీ శాఖలు తనకు చాలా ఇష్టమైన శాఖలని, నిబద్ధతతో తన మంత్రిత్వ శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు.దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ద్వారా ప్రధాని మోదీ నాయకత్వంపై నమ్మకం మరింత పెరిగిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకమని తెలిపారు. మోదీ నాయకత్వంలో NDA ప్రభుత్వం దేశమంతా విస్తరిస్తోందని ధీమా వ్యక్తం చేశారు.



# వల్లభనేని వంశీకి హైకోర్టులో చుక్కెదురు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ కోసం వంశీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ ఏ11గా ఉన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో వంశీకి ముందస్తు బెయిల్ మంజూరు చేసేది లేదంటూ హైకోర్టు స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ కోర్టును ఆశ్రయించాలని సూచించింది.ఇటీవల దళిత యువకుడు సత్యవర్ధన్ కిడ్నాప్, దాడి కేసులో వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వంశీ విజయవాడలోని జిల్లా సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## లివేవ్స్ 2025 సవాళ్లను జర్నలిజం విద్యార్థులకు వివరించిన పీఐబీ

**వేవ్స్ పోర్టల్ ద్వారా సవాళ్లలో పాల్గొనాలని సూచనలి**

**జర్నలిజంలో ఏఐ పాత్ర, డిజిటల్ అక్షరాస్యతలపై పీఐబీ ఎడిజి రాజీందర్ చౌదరి ప్రస్తావన**



ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి:

వేవ్స్ 2025లో భాగంగా ఆన్‌లైన్ క్రియేట్ ఛాలెంజ్‌లలో యువత భారీగా పాల్గొనాలని పత్రికా సమాచార కార్యాలయం ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ అదనపు డైరెక్టర్ జనరల్, రాజీందర్ చౌదరి సూచించారు.శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఎస్పీఎంవీవీ), తిరుపతిలో జర్నలిజం విద్యార్థులకు నిర్వహించిన మీడియా కార్యశాలను ఉద్దేశించి మాట్లాడిన ఎడిజి చౌదరి, ఆధునిక మీడియాలో ఏఐ సాధనాల వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల పాత్ర, డిజిటల్ వేదికల పెరుగుతున్న ప్రాముఖ్యత, మీడియా మరియు వినోద రంగంలోని గొప్ప అవకాశాలపై దృష్టి సారించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్తలు పాల్గొన్నారు, జర్నలిజం విభాగం నుండి మీడియా నిపుణులు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రాంతీయ మీడియాకు అందించేందుకు క్షేత్రస్థాయిలో ప్రజలను చేరుకునేందుకు పీఐబీ పనిచేస్తోందని, స్థానిక పరిస్థితులపై ప్రభుత్వానికి నియమిత నివేదికలను పీఐబీ అందిస్తుందని ఆయన తెలిపారు.ఏ అంశంపైనా ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు పీఐబీ సరైన సమాచారాన్ని అందిస్తుందని ఆయన అన్నారు. వివిధ సాంస్కృతిక, కళా రంగాల ద్వారా, పత్రికా మాధ్యమాలు, ప్రకటనల ద్వారా ప్రభుత్వ పథకాలపై పీఐబీ విస్తృత ప్రచారం నిర్వహిస్తుందని తెలిపారు.ముఖ్య అతిథులుగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డీన్ ప్రొఫెసర్ వాణి, ఎస్పీఎంవీవీ నాయశాస్త్ర విభాగాధిపతి ఆచార్య సీతాకుమారి పాల్గొన్నారు. పరిణామం చెందుతున్న డిజిటల్ పరిదృశ్యంలో మీడియా విద్య , చట్టాల పై అవగాహన, ప్రాముఖ్యతను వారు వివరించారు, బాధ్యతాయుత పత్రికా రచనతోపాటు సమాచారయుత ప్రజా చర్చను రూపొందించడంలో రెండు రంగాలు ఎలా దోహదపడతాయో నొక్కి చెప్పారు.శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం నుండి ప్రొఫెసర్ కిరణ్ ప్రసాద్, తిరుపతి జిల్లా డిప్రో బాలకొండయ్య కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థులు వేగంగా మారుతున్న మీడియా వాతావరణానికి అనుగుణంగా సిద్ధంగా ఉండేలా, పాఠ్యప్రణాళికలో కొత్త సాంకేతికతలను మెరుగ్గా సమన్వయం చేసుకోవడానికి విద్యా సంస్థలు, మీడియా సంస్థల మధ్య సహకారం అవసరమని వారు మాట్లాడారు.వార్తా నివేదన, కంటెంట్ తయారీని సులభతరం చేయడానికి, ప్రజల్లో మీడియా అక్షరాస్యతను పెంపొందించడానికి ఏఐ- కృత్రిమమేధస్సు సాధనాలను ఎలా సమర్థవంతంగా ఉపయోగించవచ్చో అనే అంశంపై మీడియా సిబ్బంది జర్నలిజం విభాగం విద్యార్థులు చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు.ఇలాంటి వేదికల ప్రాముఖ్యతపై మాట్లాడుతూ, పత్రికా రచనా సమగ్రత, చట్ట నిబంధనల సారాన్ని కాపాడుతూనే సాంకేతిక పురోగతిని స్వీకరించాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ వాణి నొక్కి చెప్పారు. భవిష్యత్ జర్నలిస్టులకు అత్యాధునిక నైపుణ్యాలను అందించేందుకు ఈ సాధనాలను విద్యా పాఠ్యాంశాలలో ఎలా సమన్వయం చేయవచ్చో అనే విషయం పైన ఈ చర్చలు కేంద్రీకృతమయ్యాయి.సాంకేతికత అందరి విద్యార్థులకూ అందుబాటులో ఉండేలా చూడటంలో విశ్వవిద్యాలయం, మీడియా ఎలా కలిసి పనిచేయవచ్చో కూడా ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించగలిగింది.నిపుణులు, పాల్గొన్నవారు విలువైన దృక్కోణాలను పంచుకున్న ఈ కార్యశాల సంవాదం జ్ఞానప్రదమైన సమావేశంగా నిలిచింది. మీడియా విద్యను రూపొందించడంలో, విద్యా రంగంలో సాంకేతికతను ముందుకు తీసుకెళ్లడంలో విశ్వవిద్యాలయం నిబద్ధతకు ఇది మరో మైలురాయిగా నిలుస్తుంది.

## రైతన్నల గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్ రెడ్డికి లేదు

**నిజంగా జగన్ రెడ్డి ప్రజాపక్షపాతి అయితే అసెంబ్లీకి రావాలి. తప్పకుండా అతనికి మైక్ ఇస్తాం.. ప్రతీ విషయంపై చర్చించిస్తాం**

**-మంత్రి ఎస్ సవిత, మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు**



ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:

ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి జగన్ రెడ్డి మిర్చి యార్డుకు వెళ్ళడం, అక్కడికి వెళ్ళి ప్రభుత్వంపై విషం చిమ్మడాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఖండించారు. గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ..."పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి అధికారం కోల్పోయాక మహిళలు, రైతుల మీద ప్రేమ పుట్టింది. రైతన్నల గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్ రెడ్డికి లేదు. నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా రైతులంటూ దగా చేశాడు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మేము ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ పోవడం చూసి జీర్ణించుకోలేక ప్రభుత్వంపై జగన్ రెడ్డి నత్యం విషం చిమ్ముతున్నాడు. మాజీ ఎంపీ, మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యేగా ఉన్న జగన్ రెడ్డి ఎన్నికల కోడ్ ఉన్నా బేఖాతర్ చేశాడు. వైసీపీ పార్టీ చీటీని జగన్ రెడ్డే చింపేశాడని ప్రజలకు అర్థమై 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ రెడ్డి బుద్ధి రాలేదు" అని అన్నారు.**రైతులపై జగన్ రెడ్డి కపట ప్రేమ :** "మిర్చి రైతులకు అండగా ఉంటానని పెద్ద డ్రామాకు తెరలేపాడు. మహానుభావా నువ్వు మిర్చి యార్డుకు వస్తే మాకు ఇంకా నష్టం చేకూరుతుందని రైతులు గగ్గోలు పెట్టారు. దాంతో వైసీపీ మూకలను రైతన్నలు వేషాలు వేయించి యార్డులో పంపించారు. 2014-19, 2019-24, నేడు ఉన్న మిర్చి ధరలపై చర్చకు జగన్ రెడ్డి సిద్ధమా? 2017లో క్వింటా మిర్చి ధర రూ.7 వేలు పలికినప్పుడు రైతులు నష్టపోకూడదని రూ.1,500 బోనస్ ఇచ్చి వారిని చంద్రన్న ఆదుకొని రైతుల పక్షపాతిగా నిలిచారు. నాటి నుంచి నేటు వరకు రైతున్నల సంతోషం కోసం చంద్రబాబు , లోకేష్ అహర్నిసలు శ్రమిస్తున్నారు. అందులో భాగంగానే జగన్ రెడ్డి పెట్టిపోయిన రూ.1,680 కోట్ల ధాన్యం బకాయిలను ఈ మంచి ప్రభుత్వం విడుదల చేసింది. నాణ్యతమైన ఎరువులు, మందులు, డ్రిప్ ఇరిగేషన్, పనిముట్లను ప్రభుత్వం అందిస్తుంది. గత ఐదేళ్లలో రైతన్నలకు జగన్ రెడ్డి ఏం చేశాడు?" అని ప్రశ్నించారు.

అనంతరం మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు మాట్లాడుతూ..."జైల్లో ఉన్న అరాచకవాది వల్లభనేని వంశీని పరామర్శించి పోలీసులను బెదిరించే విధంగా జగన్ రెడ్డి వ్యాఖ్యలున్నాయి. ఐదేళ్ళు గన్నవరం నియోజకవర్గంలో ఎన్నెన్ని అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు వల్లభనేని వంశీ చేశాడు. మహిళలు, దళితులు, బీసీలను ఊచకోత కోసిన వంశీ గురించి జగన్ రెడ్డి బాధపడుతున్నాడు. చరిత్రలో ఎన్నడూ దేశంలో ఒక రాజకీయ పార్టీ కార్యాలయంపై మరో రాజకీయ పార్టీ దాడులు చేయలేదు. జగన్ రెడ్డి ఆదేశాలతో దేవాలయంలాంటి టీడీపీ కార్యాలయంపై వైసీపీ నాయకులు దాడి చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేసినందుకు గాను పూర్తి ఆధారాలతో వంశీని పోలీసులు అరెస్ట్ చేశారు. అలాంటి వ్యక్తికి జగన్ రెడ్డి వత్తాసు పలుకుతూ పోలీసును బెదిరించడం కరెక్ట్ కాదు. దీన్ని ఖండిస్తున్నా. వంశీపై ఉన్న అన్ని అవినీతి, అక్రమ, దౌర్జన్యాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటే శాశ్వతంగా వంశీ జైల్లోనే ఉంటాడు. వైసీపీ హయాంలో జరిగిన అన్ని అక్రమాలు, అవినీతిపై విచారణ జరుగుతోంది.. వైసీపీలో ఉన్న 90 శాతం మంది నాయకులు జైలుకు వెళ్ళడం ఖాయం" అని అన్నారు.

## కిమ్స్ ఆసుపత్రి అధినేత చైతన్య రాజు మాతృ మూర్తి మృతి

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమజిల్లా అమలాపురం లోని కిమ్స్ మెడికల్‌కాలేజి అసుపత్రి అధినేత చైర్మన్ కలిదిండి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) మాతృ మూర్తి లక్ష్మి కాంతమ్మ గురువారం మృతి చెందారు. పలువురు నాయకులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల అనందరావు బిజెపి నాయకులు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ యాళ్ల దొరబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకటసుబ్బారావు ఇసుక పట్ల రఘుబాబు రేవు తిరుపతి రావు పొలమూరి మోహనరావు వివిధ పార్టీ ల నాయకులు సంతాపం వ్యక్తం చేసారు.

## విద్యార్థుల పట్ల బాధ్యతతో మెలగండిరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**కొండపి ఎంజేపీ విద్యార్థిపై వేడి పాలు పడిన ఘటనపై తీవ్ర ఆగ్రహం**

**విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు గురుకుల కార్యదర్శి మాధవీలత వెల్లడి**

**విద్యార్థి ఆరోగ్యంపై మంత్రి బాలవీరాంజనేయులుతోనూ ఆరా**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి



కొండపి ఎంజేపీ బాలుర పాఠశాలలో వేడి పాలు పడి విద్యార్థి గాయపడిన ఘటనపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, సిబ్బంది నితంతరం అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల భద్రత పట్ల బాధ్యతతో మెలగాలని గురుకులం కార్యదర్శి మాధవీలతను ఫోన్లో ఆదేశించారు. గురువారం ఉదయం కొండపి ఎంజేపీ బాలుర పాఠశాలలో అయిదో తరగతి చదువున్న మధుమోహన్ పాలు తాగడానికి కిచెన్ రూమ్ కు వెళ్లాడు. పాలు తాగి వస్తున్న క్రమంలో పక్కన టేబుల్ పై ఉన్న వేడి పాలుతో ఉన్న గిన్నె దొర్లి మధుమోహన్ పై పడిపోయింది. దీంతో బాలుడి చాతి కింద, పొట్ట భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాలుడిని ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఇన్చార్జి అంకిరెడ్డి బాలునికి వైద్య సేవలందించారు. ఘటన జరిగిన వెంటనే ఎంజేపీ ఇన్చార్జి వార్డెన్ స్రవంతి బాలుని తల్లిదండ్రులకు సమాచారమందించారు.

**మంత్రి సవిత ఆగ్రహం** : విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి సవిత...గురుకులం కార్యదర్శి మాధవీలతతో ఫోన్ లో మాట్లాడారు. బాలుని ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. బాలుని ఆరోగ్యం నిలకడగా ఉందని, తీవ్ర గాయాలు కావడంతో మరో మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతున్నట్లు వెల్లడించారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ, బాలునికి మెరుగైన వైద్యమందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు బాలుని ఆరోగ్యంపై వివరాలు అందివ్వాలని స్పష్టంచేశారు. వేడి పాలు ఉన్నచోట హాస్టల్ నిర్వాహకులు, సిబ్బంది లేకపోవడంపై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతమైతే హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు.

**మంత్రి వీరాంజనేయులతోనూ మాట్లాడిన సవిత**

స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డొక్కా బాలవీరాంజనేయులతోనూ మంత్రి సవిత మాట్లాడారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే మంత్రి బాలవీరాంజనేయులు ఒంగోలులోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి, విద్యార్థికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశించారు. ఎంజేపీ స్కూల్లో జరిగిన ఘటనపై మంత్రి సవితకు మంత్రి బాలవీరాంజనేయులు సమాచారమందించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి గురించి మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు.

## ట్రాఫిక్ క్రమశిక్షణ.. నగర క్రమశిక్షణకు ప్రతీక..

- రోడ్డు ప్రమాదాల నివారణకు 100 శాతం సమన్వయంతో కృషిచేయాలి
- 139 బ్లాక్ స్పాట్స్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించాలి
- డీఆర్‌సీసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



రాజధాని ప్రాంతానికి ముఖద్వారమైన విజయవాడను ట్రాఫిక్ పరంగా క్రమశిక్షణతో కూడిన నగరంగా తీర్చి దిద్దడంలో సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని, ట్రాఫిక్ క్రమశిక్షణ.. నగర క్రమశిక్షణకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు.గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన రహదారి భద్రత కమిటీ (డీఆర్ఎస్‌సీ) సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, బ్లాక్ స్పాట్‌ల వద్ద తీసుకున్న చర్యలు, రహదారి భద్రత ఉల్లంఘనలపై చర్యలు, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ స్కీమ్-2022, ఐ-రాడ్ అమలు, రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు తదితరాలపై చర్చించారు. గత సమావేశంలో తీర్మానించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలను సమీక్షించారు. ట్రాఫిక్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుకల్పించే అస్త్రం-(యాక్సనబుల్ ఇంటెలిజెన్స్ ఫర్ సస్టైనబుల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్) యాప్‌పైనా కమిటీలో చర్చించారు. 2024లో జిల్లాలో మొత్తం 1,343 రహ దారి ప్రమాదాలు జరగ్గా.. 431 మరణాలు నమోదయ్యాయని అధికారులు వివరించారు. ఈ మరణాల్లో జాతీయ రహదారులపై ప్రమాదాల వల్ల 212, రాష్ట్ర హైవేలపై ప్రమాదాల వల్ల 79, ఇతర రహదారులపై ప్రమాదాల వల్ల 140 సంభవించాయని వివరించారు. సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రవాణా, పోలీస్, ట్రాఫిక్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, విజయవాడ నగరపాలక సంస్థ తదితర శాఖల అధికారులతో పాటు డీఆర్‌సీసీ ఇతర భాగస్వామ్య పక్షాలు పటిష్ట సమన్వయంతో పనిచేసి రహదారి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరముందన్నారు. స్వచ్ఛంధ సంస్థల అధ్యయన నివేదికలను క్షుణ్నంగా అధ్యయనం చేసి రహదారి ప్రమాదాలు జరక్కుండా పటిష్ట కార్యాచరణ అవసరమన్నారు. ఎన్‌హెచ్-16పై 17 బ్లాక్‌స్పాట్‌లు, ఎన్‌హెచ్-30పై 17, ఎన్‌హెచ్-65పై 49, ఎస్‌హెచ్-192పై 1, ఎస్‌హెచ్-236పై 3, ఎస్‌హెచ్-32పై 3, ఇతర రహదారులపై 49 మొత్తం 139 హాట్‌స్పాట్‌లను గుర్తించినందున, ఆయా ప్రాంతాల్లో ఒక్క ప్రమాదమూ జరక్కుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రాంతాల్లో నిర్వహించిన సంయుక్త తనిఖీల్లో వెలుగుచూసిన అంశాలపై దృష్టిపెట్టి ముమ్మందు ప్రమాదాలు జరక్కుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు వంటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్, అండర్‌పాస్‌లపై ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులపైనా దృష్టిపెట్టాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ప్రతినెలా తప్పనిసరిగా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## జగన్ కు ఏం భద్రత తగ్గిందని వైసీపీ నేతలు గవర్నర్ ను కలిశారు

**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ కు ఎలాంటి భద్రత తగ్గించలేదు**

**ముఖ్యమంత్రి గా పనిచేసిన జగన్ రెడ్డికి ఎన్నికల కోడ్ ఉల్లంఘించకూడదని తెలీదా?**

**రూ.7వేలు ఎమ్మార్పీ ఫిక్స్ చేసిన జగన్ రెడ్డికి మిర్చి రైతులను కలిసే అర్హత ఉందా?**

**-విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:



జగన్ కు ఏం భద్రత తగ్గిందని వైఎస్సార్సీపీ నేతలు గవర్నర్ ను కలిశారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ కు ఎలాంటి భద్రత తగ్గించలేదని తెలిపారు. ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్ మోహన్ రెడ్డికి ఎన్నికల కోడ్ ఉల్లంఘించకూడదనే విషయం కూడా తెలియదా అని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా వ్యవస్థల్ని నాశనం చేసి ఎప్పుడూ లేనంత అధ్వానంగా పరిపాలన చేశారని వైసీపీ పాలనను విమర్శించారు. చంద్రబాబు ఇంటి గేటుకు తాళ్లు కట్టిన రోజులు, ఎమ్మెల్యేని దాడికి పంపిన రోజులు గుర్తుకు రాలేదా అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నిలదీశారు. 7 వేల రూపాయల ఎంఎస్పీ ఫిక్స్ చేసిన జగన్ కు మిర్చి రైతుల వద్దకు వెళ్లే అర్హత ఉందా అని మండిపడ్డారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చి సంవత్సరమైనా జగన్ బుద్ధి మారలేదు అన్నారు. ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో 11 కూడా రావని అన్నారు. గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా అసత్యాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలనుకోవటం మానుకోవాలని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ సర్వే

ప్రజాభూమి ,వేముల

వేముల మండలంలోని ప్రజలందరూ చేయించుకోవాల్సిందిగా కోరడమైనది. నిరుపేదలైన ప్రజలకు, సంఘంలో ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుంచి ఆర్థిక మరియు మౌలిక సదుపాయములు కల్పించుట దీని యొక్క ముఖ్యమైన ఉద్దేశ్యం. ప్రస్తుతము ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్ని యధాతథంగా ఉంటాయి. కావున ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా సచివాలయ సిబ్బంది మీ ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ మీయొక్క సమాచారాన్ని ఇవ్వవలసిందిగా గౌరవ వైస్సార్ జిల్లా కలెక్టర్ గారు వీడియో కాన్ఫరెన్స్ లో తెలిపారు. కావున వేముల, ఎంపీడీవో ,మల్లికార్జున్ రెడ్డి మండలంలోని ప్రజలందరూ ఈ సర్వేలో పాల్గొని చేయించుకోవాల్సిందిగా కోరడమైనది

## కామ్రేడ్ గుంటూరు రాఘవులు ఆశయాలను కొనసాగించాలి

**- ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు**

కృష్ణాజిల్లా, కోదూరు



ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ గుంటూరు రాఘవులు సంస్మరణ సభ కృష్ణాజిల్లా, కోదూరు మండలం, ముందడుగు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు నాగేంద్రరావు మాస్టర్ అధ్యక్షత వహించగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, అధ్యక్షులు బోయ సుంకన్న, రాష్ట్ర నాయకులు నడకుదుట్టి నరసింహారావు, కొండా దుర్గారావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ అధ్యక్షులు మల్సూర్ , ఉపాధ్యక్షులు ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ తదితరులు వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా సభలో కామ్రేడ్ గుంటూరు రాఘవులు చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అరుణోదయ బృందం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏపీఆర్సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కామ్రేడ్ గుంటూరు రాఘవులు పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా చేతబట్టి చనిపోయేంతవరకు ఎర్ర జెండాను విడిచి పెట్టలేదని, మూడు దశాబ్దాల పాటు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నాడని అన్నారు. నిరుపేద దళితుడిగా ఉండి. కామ్రేడ్ పీతా శివన్నాథంతో కలిసి తీరప్రాంతంలోని దింటిమెరుక, వేటపాలెం, శ్రీరాంపురం, హంసలదీవి, పాలకాయ తిప్ప, ఊటగుండం, ఇరాలి తదితర గ్రామాల్లోని భూపోరాటాల్లో చురుకైన పాత్ర వహించిన కామ్రేడ్ గుంటూరు రాఘవులు (80) అనేక నిర్బంధాలు, గుండా దాడులు ఎదుర్కొన్నారు. ఆకలి, అనారోగ్యాలు చుట్టుముట్టినా ఆత్మ గౌరవానికి, కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి జీవించాడన్నారు. కోదూరులో మార్క్సిస్ట్ విజ్ఞాన కేంద్రం (ఆఫీస్)సాధించడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు కొనసాగించడమే ఆయనకి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సంస్కృతి సమాఖ్య నాయకులు సంధ్యారాణి, సంతోష్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# భీమవరంలో కుంభమేళా జలాలతో శోభాయాత్ర

ప్రజా భూమి భీమవరం.



కుంభమేళా నుంచి వచ్చిన నదీ జలాలతో ఈ నెల 22వ తేదీ శనివారం భీమవరం హౌసింగ్ బోర్డ్ పద్మావతి వెంకటేశ్వర దేవస్థానం నుండి భీమవరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. లోకమంతా సుభిక్షంగా ఉండాలని ప్రపంచ శాంతి కోసం కుంభమేళా లాంటి మహోత్సవాలు జరుగుతూ ఉంటాయనీ శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి అన్నారు. అందరూ వెళ్లలేని సందర్భంలో భీమవరంలో కుంభమేళా నుంచి వచ్చిన జలాలతో శోభాయాత్ర హౌసింగ్ బోర్డులో ఉన్న పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి ఈ శోభాయాత్ర 22 తేదీ శనివారం ఉదయం 9.30 నిమిషాల నుండి ప్రారంభమవుతుందని, గంగపూజ ,వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలతో ముత్తయిదువులు కలిశాలు పట్టుకుని ఈ యాత్రలో పాల్గొంటారని, కుంభమేళా జలాలు అందరికీ అందాలన్న సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అందరు సహకారంతో నిర్వహిస్తున్నామని శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకూవాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు తెలిపారు.

# విద్యారంగ సమస్యలు పరిస్కా రం చేయాలి: పిడిఎస్ యు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



విద్యారంగ సమస్యల పరిష్కరించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) జాతీయ కన్వీనర్ కమిటీ సభ్యుడు ఈ.భూషణం కోరారు. పిడిఎ స్ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో కార్య నిర్వహణాధికారి జిసిఎన్.చంద్రశేఖర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా భూషణం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 3,500 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసానికి ఆటంకంగా ఉన్న జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని అన్నారు. యుజిసి డ్రాఫ్ట్ సవరణను కేంద్ర ప్రభుత్వం ఉపసహరించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకాన్ని తక్షణమే అమలు చేసి ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50వేల ఉపాధ్యాయ పోస్టులను మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని, అన్ని రంగాలలో ఉన్న రెండు లక్షల 50 వేల పోస్టులను భర్తీ చేయాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు బి. వినోద్, టి. శేఖర్, కె.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# యువకులు వేధింపులు తో యువతి మృతి

ప్రజాభూమి, కామవరపుకోట

కామవరపుకోట మండలం వడ్లపట్ల నూతనం గ్రామానికి చెందిన నాగ దీప్తి (18) ఉరి వేసుకునే ఆత్మహత్య చేసుకుంది.కామవరపుకోట గ్రామానికి చెందిన యువకులు వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లి, బంధువులు తెలుపుతున్నారు.మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలింపుచేశారు.తమకు న్యాయం చేయాలని, మా కూతురికి చావుకు కారణమైన వారిని శిక్షించాలని కోరుతున్న తల్లిదండ్రులు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తడికలపూడి పోలీసులు.

# 25 నుండి బ్రహ్మంగారిమఠం లో మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాలు

**ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. ఫిట్ పర్సన్ శంకర్ బాలాజి**

బ్రహ్మంగారిమఠం – ప్రజా భూమి





జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి దేవస్థానంలో మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 25 వ తేదీ నుండి మార్చి 1 వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుపుతున్నట్లు దేవస్థాన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజి తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారి దేవస్థానంలో మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవాల సందర్భముగా ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చలువ పందిళ్ళు, ప్రత్యేక క్యూ లైన్లు, మంచినీటి వసతి, స్వామి వారికి ప్రత్యేక అలకరణలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవాలలో హరికథ కాలక్షేపాలు, భజనలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, ముఖ్యముగా 25/02/2025 బుధవారము ద్వితీయాహ్నికము ,(మహా శివరాత్రి పర్వదినం) శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి వార్షిక కళ్యాణ మహోత్సవం జరుగునని కాబట్టి భక్తులు కల్యాణ మహోత్సవం లో పాల్గొని మరియు శివరాత్రి జాగరణ కు హరికథ కాలక్షేపలతో స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన తెలియచేసారు.

# దాసరిపాడులో ఘనంగా ఘనంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వార్షికోత్సవం...!





ప్రజాభూమి, రామచంద్రపురం.

వెంకటాయపాలెం గ్రామపంచాయతీ పరిధిలో దాసరి పాడు నందు వేంచేసియున్న శ్రీప్రసన్నాంజనేయ స్వామి వారి 34వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈమేరకు గురువారం రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి రవికుమార్ దంపతుల ఆధ్వర్యంలో స్వామివారి రథోత్సవం వందలాది భక్తులు నడుము నేత్రపర్వంగా కోనసాగింది.కార్యక్రమానికి రామచంద్రపురం నియోజకవర్గ వైయస్ఆర్సీపి ఇంచార్జి పిల్లి సూర్య ప్రకాష్ విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు.భారీ ఎత్తున విద్యుత్ దీపాలంకరణ చేయగా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అలంకరణ మెరుమిట్లు గొలిపింది అలాగే దాతలు ,గ్రామ పెద్దలు సహకారంతో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# దోమల నివారణ మందు స్ప్రే చేయిస్తున్న సర్పంచ్

ప్రజాభూమి అమలాపురం

దోమలతో సతమవుతు ఇబ్బందికి గురవుతున్న ప్రజల బాధలు అవగాహనచేసుకుని తనే స్వయంగా దోమల నివారణ మందు స్ప్రే చేసిన సర్పంచ్ కడిమి చిన్నవ రాజు . ఉప్పలగుప్తం లో దోమల బాధ ఎక్కువగా ఉండటంతో ప్రజలే కాక పశువులు కూడా ఇబ్బంది పడటంతో ప్రత్యేకంగా బాధ్యత తీసుకుని జనవాసాల వద్ద ఆయనే మోటారు వెహికల్ పై స్ప్రే చేయడం పలు సర్పంచ్ లకు స్ఫూర్తిని స్తుందనుటలో సందేహంలేదు.



# పట్టభద్రులరా అభివృద్ధికి ఓటెయ్యండి....కూటమి అభ్యర్థికి పట్టం కట్టండి...

## టిడిపి ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ...

ప్రజాభూమి ప్రతినిధి,ఏలూరు



పట్టబద్రులందరూ కూటమి అభివృద్ధికి పట్టం కట్టి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని తేదేపా ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ విజ్ఞప్తి చేశారు. గురు వారం స్థానిక 3వ డివిజన్ లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఓట్లను కలిగిన వారి ప్రతి ఇంటికి తిరిగి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈసందర్భంగా జాలా బాలాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల సమయంలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేస్తుందని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) నేతృత్వంలో నగరం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజా రంజక పాలన సాగిస్తున్నారని తెలిపారు.పేరాబత్తుల రాజ శేఖరం పేరు ఎదురుగా 1వ నంబర్ ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కూటమికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి మూడవ డివిజన్ అధ్యక్షులు చనపతి వెంకటరమణ, సీనియర్ నాయకులు దాలి త్రిమూర్తులు,యు.రూపేష్, గుంటూరు ప్రకాష్, వీరబత్తిన వనిత, షేక్ రిజ్వానా సుల్తానా బేగం, పి ప్రసాద్,తూమాటి విక్రం,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం, అవగాహన నిర్వహించిన-ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,ఎమ్మెల్సీ పరిశీలకులు విజయ్

ప్రజా భూమి, జీలుగుమిల్లి



బర్రింకలపాడు గిరిజన గురుకుల కళాశాల(బాలురు)యందు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంకు పాల్గొని , ఉపాధ్యాయులతో మాట్లాడుతూ మన గురుకుల సంస్థ ద్వారా మెజారిటీ ఓట్స్ వేసి నన్ను గెలిపించారు. అదే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్ణయించిన వ్యక్తి పేరబత్తుల రాజశేఖర్ , వీరు ఎంతో ఉత్తమమైన వ్యక్తి , ఉపాధ్యాయ వృత్తిలో ఉండే లోటుపాట్లు పూర్తిగా గుర్తెరిగిన వ్యక్తి. మన సమస్యలు ఏమున్నా పరిష్కారం చెయ్యగల సమర్థుడు కాబట్టి మీరు రాజశేఖర్ని 1 నెంబర్ తో వారికి ఓటు వేసి గెలిపించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పరిశీలకులు విజయ్ , వెంకట నారాయణ , జిల్లా కార్యదర్శి గద్దమణుగు రవి, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము , సాయి, ఎన్డీఏ బిజెపి మండల అధ్యక్షులురాంబాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లు పులగం సుబ్బారెడ్డి, నల్లమోతుల లక్ష్మయ్య బిజెపి మండల గౌరవ అధ్యక్షులు కేప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు కేతవరపు కృష్ణకి పుట్టినరోజు శుభాకాంక్షలు భారీ గజమాలతో సత్కరించిన శంకర్రావు నగేష్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గ పిఠాపురం పట్టణంలో మన ఊరూ మన బాధ్యత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కేతవరపు కృష్ణ జన్మదిన వేడుకలు స్థానిక శ్రీ సూర్య రాయా విధ్యానంద గ్రంథాలంలో భారీ గజమాలతో పుట్టినరోజు వేడుకలు ఘనం గా జరిపారు. కార్యక్రమంలో కొండేపూడి శంకర్రావు మున్సిపల్ పదో వార్డు కౌన్సిలర్ అల్లవరపు నగేష్ కేతవరం కృష్ణకి గజమాలతో సత్కరించడం జరిగింది. కొండేపూడి శంకరా మాట్లాడుతూఅందరివాడు ప్రతీక్షణం ప్రజల్లో వుండే వ్యక్తి ఆపద అంటే ఆదుకొనే వ్యతి ఇలాంటి వారు మరెన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని పలువురు ప్రశంసించారు పదే వార్డ్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం లోని ఆర్యవైశ్య సంబంధించి ఎవరికైనా కష్టం వస్తే ముందుండే వ్యక్తి కృష్ణ అన్నారు, ఈ సందర్భంగా కృష్ణ కు సన్మాన చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మన ఊరూ మన బాధ్యత స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు కొండేపూడి శంకరావు, అల్లవరపు నగేష్, పెమ్మరాజు సత్య రామచందరావు, వరదా సత్తిబాబు, ఇమిడిశెట్టి సోనా బాబు, చింతపల్లి సింహాద్రి, కుంభగిరి ప్రసాద్ రెడ్డి ,మూర్తి మరియు గ్రంథాలయ విద్యార్థులు పాల్గొన్నారు

# కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్ -కేంద్ర బడ్జెట్ పేదలకు శాపం

## -బడ్జెట్ తీరుపై సిపిఎం నిరసన


ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్, బడా పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్లకు అనుకూలంగా ఉందే తప్ప సామాన్యులకు ఏమాత్రం ప్రయోజనం లేదని సిపిఎం నాయకులు విమర్శించారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ విఆర్ రాము, సిపిఎం పార్టీ సభ్యులు బాబావలి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కోట్లాదిమందికి సంబంధించిన ప్రజాధనాన్ని కొద్దిమంది కార్పొరేట్ల కోసం ఎనిమిదో సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కూడా ప్రజల సొమ్మును ధారదత్తం చేయడం జరిగిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలో 65% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, . వారికి ఐదు లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా. కేవలం 1,27,000 కోట్లు మాత్రమే కేటాయించినారని, ఐదు లక్షలు కోట్లు కేటాయిస్తే రైతులకు మద్దతు ధర, వ్యవసాయం సంక్షోభం నుండి బయటపడడానికి, అలాగే రైతులు ఆత్మహత్యలు నివారించడానికి అవకాశం ఉంటుందన్నారు. వైద్య రంగానికి సంబంధించి. కూడా ఈ బడ్జెట్ లో 3 లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 98 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, అలాగే విద్య రంగానికి సంబంధించి ఆరు శాతం అంటే 5 లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,20,000 కోట్లు మాత్రమే కేటాయించారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధి పథకానికి రెండు లక్షల 50 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా దీనికి కూడా బడ్జెట్ లో కోత విధించినారని వాపోయారు. ఈ రకంగా బడ్జెట్ లో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తూ మరోపక్క కార్మికులు, రైతులు , వ్యవసాయ కూలీలు, పేదల పై రోజురోజుకు భారం మోపుతూ మరోపక్క ధరలు పెద్ద ఎత్తున పెంచుతూ మరోపక్క కార్పొరేట్లకు సంబంధించి బడ్జెట్ లో పెద్దపీట వేయడం తగదన్నారు. బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టిన 14 లక్షల నలభై ఏడు వేల కోట్లు అప్పులు మాఫీ చేశారని, ప్రతి బడ్జెట్ లోనూ పెద్దలకు వరాలు పేదలకు భారాలు అనే విధంగా ఉందని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను వెంటనే సవరణ చేసి కోట్లాదిమంది ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పట్టణ కో కన్వీనర్ రామకృష్ణ, హిందూపురం సిఐటియు నాయకులు చంద్ర, బాబయ్య, నాగరాజు, జాఫర్, గంగాధర్, అంజనమ్మ, రఘు, రమేష్, ఇంతియాజ్, మోమిన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐ సాంకేతిక విద్యా సంస్థలను ఆధునిక కాలానికి అనుగుణంగా మెరుగుపరచాలి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజా భూమి బ్యూరో, అనంతపురం



ప్రభుత్వ ఐటిఐ సాంకేతిక విద్యా సంస్థలను ఆధునిక కాలానికి అనుగుణంగా మెరుగుపరచాలని, పారిశ్రామిక సంస్థలకు అవసరాలు తీరడంతోపాటు దేశ అభివృద్ధి చెంది యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఐటిఐ బాలురు మరియు బాలికల సాంకేతిక విద్యాసంస్థలను ఎంపీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐలో ఇండస్ట్రీ నిపుణులను తయారు చేయడంలో ఎంతో కృషి చేస్తున్నాయని, ఈ ఆధునిక కాలానికి తగ్గట్టుగా సాంకేతిక విద్యను మరింత అభివృద్ధి చేసుకుంటే విద్యార్థినీ విద్యార్థులకు ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా ఐటిఐ ఉపాధ్యాయులకు ( సీనియర్ జూనియర్ ఇన్స్ట్రక్టర్లకు) మరియు విద్యార్థులకు తగు సూచనలు తెలియజేశారు. అలాగే తన వంతు ఈ ప్రభుత్వ సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సంస్థకు కాంపౌండ్ వాల్ నిధులు ఇప్పించాలని ఎంపీని ఉపాధ్యాయులు కోరారు. తరువాత డిజిటల్ కంప్యూటర్ తరగతులు, వివిధ విభాగాలను సందర్శించారు. టెక్నాలజీని, టెక్స్టైల్స్ ఇండస్ట్రీని, జ్యూట్ బ్యాగుల తయారీ వంటి ఆధునాతన కోర్సులు ప్రవేశ పెట్టడానికి ప్రతిపాదనలు పంపాలని ప్రిన్సిపల్ కి తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద మరింత విద్యార్థులకు, నిరుద్యోగులకు శిక్షణను ఇచ్చి నైపుణ్యాల ద్వారా నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చాలన్నారు. అనంతరం ఖాళీగా ఉన్న భవనాలను మరమ్మతులు చేయించుకుని బిసి బాయ్స్ వసతి ఏర్పాటు చేయడం వల్ల ప్రభుత్వం హాస్టల్ ఖర్చులు తగ్గి ప్రభుత్వానికి భారం తగ్గుతుందని అధికారులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి పనులను తెలియజేస్తే తక్కువ ఖర్చులో ప్రభుత్వానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఖుష్బూ కొఠారి, ప్రభుత్వ బాలికల మరియు బాలుర ఐటిఐ సంస్థల ప్రిన్సిపాల్ రామ్మూర్తి, ఉపాధ్యాయులు నందకుమార్, గాయత్రీ దేవి, మురళీధర్, రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షురాలు ఈద సంధ్య కుసత్కారం

ప్రజాభూమి అమలాపురం

డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వై సి పి క్రిష్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షు రాలుగా ఎన్నికైన యీద సంధ్య ను మైనారిటి క్రిష్టియన్ సంఘాల నాయకులు గురువారం కలసి శుభాకాంక్షలు తెలియజేసారు అమలాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు మరియు గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచే రమణారావు సంధ్యను ఘనంగా సన్మానించారు.



ప్రజాభూమి



# ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాభూమి తుని



స్నేహమంటే ఇదేరా.. తోటి స్నేహితుడు కాలం చేస్తే సహచరులు అతని కుటుంబాన్ని బాసటగా నిలిచి మానవీయతను చాటుకున్నారూ తుని బాలాజీ రోడ్డు శ్రీ సిద్దివినాయక ఆటో యూనియన్ సభ్యులు.. యూనియన్ సభ్యుడైన కొమ్మర్తి నాగరాజు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పించిన యూనియన్ సభ్యులు తలో చేయి వేసారు. 50వేలుపోగు చేసారు. ఈమొత్తాన్ని ఇవాళ మాజీ మున్సిపల్ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ చేతుల మీదుగా నాగరాజు కుటుంబానికి అందజేసారు. ఈకార్యక్రమంలో టీడీపీ నేతలు సిద్దాంతపు సత్తిబాబు,బత్తిన శ్రీను, ఆటో యూనియన్ ప్రతినిధులు దూసల సత్తిబాబు,పాలిక నాగేశ్వర్రావు,గోరింట రమేష్,పారేపల్లి శ్రీను కడింపల్లి నాగేశ్వరరావు, సూరిబాబు, వీరు సింహాచలం, గోవిందు, బుజ్జి పాల్గొన్నారు

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆహ్వానం మేరకు సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ని దర్శించుంకున్న కాకినాడ జిల్లా %వీ. ్రా% తంగేళ్ళ ఉదయ శ్రీనివాస్ గారు మరియు %ఖఖణూ% చైర్మన్ తుమ్మల బాబు గారు. ఈ కార్యక్రమం లో ఏనుగుపల్లి శ్రీనివాస్, మత్స తిరుపతి రాయుడు,గంధం ప్రభాకర్ మాదారపు వీరబాబు, పాఠంశెట్టి రమేష్,సూరపురెడ్డి నరేష్, పితాని వీరబాబు, సోమవరం జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎలక్ట్రికల్ అధికారుల నిర్లక్ష్యం తో నిండు ప్రాణం బలి

## కరెంట్ షాక్ తో యువకుడు మృతి

ప్రజా భూమి జగ్గంపేట/గండేపల్లి



కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం,యల్లమిల్లి గ్రామ శివారు పంట పొలంలో రంగంపేట మండలం,పెదరాయవారం గ్రామానికి చెందిన కాకర్ల నాగేంద్ర (34)అనే రైతు గురువారం ఉదయం గండేపల్లి మండలం ఎల్లమెల్లి గ్రామ పరిధిలో ఉన్న పొలంలోకి వెళ్లి గడ్డికొస్తుండగా కరెంట్ షాక్ కొట్టడంతో అక్కడకక్కడే మృతి చెందడం జరిగింది. ప్రమాదం జరిగింది అని సమాచారం ఇచ్చిన ఆలస్యంగా రావడం. వెంటనే స్పందించని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు . ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులకి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న చుట్టుపక్క రైతులు కుటుంబసభ్యులు, గ్రామస్తులు.

# శివ కేశవులను దర్శించుకున్న రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి

ప్రజా భూమి, జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రతిష్టించిన శివ కేశ వులను బుధవారం రాజమండ్రి రూరల్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రాజనగరం టిడిపి ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి దర్శించుకున్నారు. వారికి ఆలయ పండితులు స్వామివారి శేష వస్త్రం కప్పి తీర్థప్రసాదాలు అందించారు. అక్కడే స్వామి శివకేశువులకు భజన బృందాలు భజనలు చేస్తుండగా జ్యోతుల నెహ్రూ తో కలిసి వెంకటరమణ చౌదరి భజనలను తిలకించారు. శివ కేశవులను ఒకే చోట ప్రతిష్టించడం వలన ఈ ప్రాంతం అంతా సుభిక్షంగా ఉంటుంది. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని ఉద్దేశంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఇంతటి మహా యజ్ఞం తలపెట్టారని వెంకటరమణ చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, తూర్పుగోదావరి జిల్లా టిడిపి నాయకులు కందుల బాబు నాయుడు, రాజనగరం నియోజకవర్గం టిడిపి నాయకులు పద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై మర్రి వీడిలో ప్రసారం నిర్మించిన కూటమి శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం మర్రివీడు గ్రామంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు తెలుగుదేశం. జనసేన కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాభత్తుల రాజశేఖర్ కి తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గురువారం మర్రివీడు గ్రామంలో ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు బొదిరెడ్డి గోపి నారాయణ స్వామి మరియు మర్రివీడు గ్రామ నాయకులు శ్రీకాంత్ ప్రభ బుజ్జి రాజ సత్యనారాయణ ఏలేశ్వరం మండలం జనసేన అధ్యక్షులు కాలారి శ్రీను టిడిపి మరియు జనసేన బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం లోని విద్యుత్ సబ్ స్టేషన్ నుండి వెళ్లే విద్యుత్ లైన్ ల మరమ్మత్తు, చెట్ల తొలగింపులో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈ ఈ వీరభద్రరావు తెలిపారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. ఏలేశ్వరంలో గొల్లాజీ రావు పెట్రోల్ బంకుల నుండి ఎర్రవరం వెళ్లే మెయిన్ రోడ్డు, లింగవరం కాలనీ మక్కా రావు కాలనీ పెద్దవీధి, శ్రీవిద్య, పైప్ లైన్ రోడ్డు, నందివీది, నెయిలి పేట, పల్లపు వీధి ఐపీఎఫ్ కాలనీ, తిరుమలి ఎస్సీ కాలనీ లలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. ప్రజలు గ్రహించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

# ఆధ్యాత్మిక, తాత్విక జ్ఞానము ద్వారా మన సమస్యలు మనమే పరిష్కరించుకోగలుగుతాం

## - శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నం లైట్స్ రైల్వే పై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న కొత్త ఆశ్రమంలో పీఠాధిపతులు డాక్టర్ ఉమర్ గురువారము ఆశ్రమ సభలో మాట్లాడుతూ ఆధ్యాత్మిక, తాత్విక జ్ఞానము ద్వారా మన కుటుంబంలో సమస్యలు, మన గ్రామంలో సమస్యలు మనమే పరిష్కరించుకోగలుగుతాము అని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా స్వామి వారు అనుగ్రహ భాషణ చేసారు. ఆధ్యాత్మిక తాత్విక జ్ఞానము ద్వారా ఆధ్యాత్మిక, తాత్విక శాస్త్ర వేత్తలు తయారై, మానవత్వపు విలువలు పరిమళింపబడి, మానవ జన్మను సార్ధక్యం చేసుకోవచ్చని డా. ఉమర్ ఆలీషా స్వామి అన్నారు. ఉత్కృష్టమైన భారతీయ సంస్కృతిని ప్రపంచంలో అనేక దేశాల వారు ఆచరిస్తూ, సుఖ సంతోషములతో జీవించవచ్చు అని డా. ఉమర్ ఆలీషా స్వామి అన్నారు. సామర్లకోట మండలం చంద్రంపాలెం గ్రామంలో స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం చంద్రంపాలెం శాఖ వారి ఆధ్వర్యంలో పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా స్వామి వారి అధ్యక్షతన జ్ఞాన చైతన్య సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సభలో తాత్విక బాలవికాస్ చిన్నారులు ఎస్. ఉమా వరప్రసాద్, జి. చాందిని, ఎస్. ఉషా కిరణ్, టి. హరితేశ్వరి, ఎస్. కృష్ణప్రసాద్, జె. లహిరి, జి. ఉమాదేవి, ఎస్. ఈశ్వర్ లు చెప్పిన ప్రసంగాలు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సాధనాల వెంకటేశ్వరరావు, శాంతికుమారి దంపతులు, గొల్లపల్లి నూకరాజు, వీరమణి దంపతులు స్వామి వారిని శాలువతో సత్కరించారు. సాధనాల వెంకటేష్, వీరమణి దంపతులు స్వామి వారిని పుష్పమాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో వందలాది సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బావిశెట్టి లక్ష్మీనారాయణకు ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం శ్రీ సూర్యరాయ గ్రంథాలయం నందు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత 2024 సంవత్సరముగాను బావిశెట్టి లక్ష్మీనారాయణకు ఘన సన్మానం. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బావిశెట్టి లక్ష్మీనారాయణ పిఠాపురం వాస్తవ్యులు సూర్యరాయ గ్రంథాలయం పాఠకులు అయినా వారి అభిమానులు అందరూ కలిసి అభినంద సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కొండేపూడి శంకర్రావు,నామ ఏసుదాసు ఎంఈఓ కాకినాడ రూరల్,ప్రతి సత్యనారాయణ ఎంఈఓ కరప,లింగంపల్లి కృష్ణ గెజిటెడ్ హెడ్మాస్టర్ జడ్పీ హైస్కూల్ ప్లస్,తామరాడ,చామంతి నాగేశ్వరరావు సర్వ శిక్ష అభియాన్ కాకినాడ,వెన్నపు చక్రధర్ రిటైర్డ్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విచ్చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రాడానికి నేను చేసిన కృషి కన్నా నాతో ఉన్నవాళ్లు నాలో కల్పించిన ప్రేరణతో ఈ అవార్డును సాధించానని, నాకు తోర్పటును కలిగించిన తోటి ఉద్యోగస్తులకు నా కుటుంబ సభ్యులకు నా శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నారని నా దైవం నా విద్యార్థులు అని నా దేవాలయం పాఠశాల అని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరూ అభినందనలు తెలుపుతూ దుస్సాలు బాలు పుష్పగుచ్చాలు ఇస్తూ తమ అభినందనలు ఆనంద రూపంలో బావిశెట్టి లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు రూపంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. అప్పారావు లైన్స్ క్లబ్ ప్రాంత అభివృద్ధి కమిటీ అధ్యక్షులు,గాజుల సుబ్రహ్మణ్యం గెజిటెడ్ హెడ్మాస్టర్, జడ్పీ హైస్కూల్, విరవ,డాక్టర్. పి.వి. శివగిరి ప్రధానోపాధ్యాయులు జడ్పీ హైస్కూల్ అరట్లకట్ట,సిసిఆర్టి ప్రసాద్,చందు బాబురావు, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్,కొత్తపల్లి రామ రాఘవ ఎస్టియు రాష్ట్ర నాయకులు,చేదులూరు సూరిబాబు జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు,పైడా శ్రీనివాసరావు,వింజరపు జనార్ధన బావిశెట్టి లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఎమ్మెల్సీఅభ్యర్థి రాజశేఖర్ ని అకండ మెజారిటీతో గెలిపించండి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గంలో జోరుగా సాగుతున్న ప్రచారం,ఉదయ గోదావరి జిల్లా కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ అఖండ మెజారిటీతో గెలిపించాలని పిఠాపురం నియోజకవర్గంలోని ప్రసారంలో పాల్గొన్న వర్మ, మరియు ఎలక్షన్స్ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గీతా గోవిందు సత్యనారాయణ ప్రస్తుత రాష్ట్ర అర్బన్ ఫైనాన్సు కార్పొరేషన్ చైర్మన్ ను మరియు మాజీ ఎమ్మెల్యే వర్మ పిఠాపురం టౌన్ 23, 24 వార్డులలో, పిఠాపురం మండలం మల్లాం గ్రామం, కొత్తపల్లి మండలం కొండెవరం గ్రామంలో గల పట్టభద్రుల ఓటర్స్ ని కలిసి జనసేన, తెలుగుదేశం పార్టీ, బిజెపి బలపరిచిన పేరా బత్తుల రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని చెప్పి రిక్వెస్ట్ చేయడం జరిగింది. అదేవిధంగా కూటమి ప్రభుత్వం వచ్చాక డీఎస్సీ 16 వేల పోస్టులు వస్తున్నాయి, అంతేకాకుండా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆరు లక్షల 33 వేల కోట్ల ఇన్వెస్ట్మెంట్లు, ఈరోజు ఏపీకి తీసుకురావడం జరిగింది. వీటిలో నిరుద్యోగులకు అందరికీ ఉద్యోగ అవశాల కూడా ఈ ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కొండేపూడి సూర్యప్రకాష్ చిన్న పిల్లి ఏలేరు నీటి సంఘం అధ్యక్షులు సోమ సత్తిబాబు గొప్ప వేలమా ఈసీ డైరెక్టర్ కొరుపోలు శ్రీను రాజా సత్తిబాబు సూరిబాబు అశోక్ అధిక సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# శివరాత్రికి ఏర్పాట్లు సర్వం సిద్ధం - కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గం పిఠాపురం పట్టణంలో మహాశిరాత్రికి పాదగయ క్షేత్రంలో ఏర్పాట్లు అన్ని సిద్ధం అయ్యాయని శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ఉమాకుక్కుటేశ్వర స్వామి ఆలయ సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ తెలిపారు. ఈ సంధర్భంగా బుధవారం సాయంత్రం ఆయన ఆలయ ఆవరణలో పత్రికా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు మహాశిరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నామని తెలియజేశారు. మహాశివరాత్రికి పాదగయాక్షేత్రానికి విచ్చేసే భక్తులకు ఏటువంటి అసౌకర్యాలు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుంన్నామని, చంటి పిల్లలకు క్యూలైన్లలో పాలు, మంచినీరు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. 24వ తేదీ సోమవారం స్వామివారి కళ్యాణం, 25వ తేదీ మంగళవారం ఉదయం స్వామివారికి అభిషేకములు మరియు గ్రామోత్సవం, 26వ తేదీ బుధవారం మహాశివరాత్రి, 27వ తేదీ గురువారం రథోత్సవం, 28వ తేదీ శుక్రవారం త్రిశూల స్నానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారని వారికి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాకినాడ బీచ్‌ను సందర్శించిన కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ బీచ్ అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో భాగంగా సాగర తీరాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా మార్చేందుకు గాను చేపడుతున్న పనులను గురువారం కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. బీచ్ పరిసరాల్లో జరుగుతున్న పరిశుభ్రత పనులను కమిషనర్ భావన పరిశీలించారు. బీచ్‌ను పర్యాటకుల కోసం ఎలా ఆహ్లాదంగా తీర్చిదిద్దాలి, పరిశుభ్రత ఇలా పలు విషయాలపై సూచనలు చేశారు. కాకినాడ బీచ్ రూరల్ పరిధిలో ఉన్నందున పంచాయతీ అధికారులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట నగరపాలక సంస్థ ఎస్. ఈ కామేశ్వరరావు, ఎంఈ మత్స్యరాజు, డీఈలు, ఏఈలు, కౌడా అధికారులు, జిల్లా పంచాయతీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడజెఎన్టియుకే లో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




"ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవము" సందర్భముగా మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సంస్థ గురువారం స్థానిక జె ఎన్ టీ యు కే ఇంజినీరింగ్ కాలేజ్ వద్ద గల మేవా ఫంక్షన్ హాల్ లో ఒక కార్యక్రమము ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమానికి సభాధ్యకులుగా ఎంపీజే సంస్థ కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎండి హలీమ్ చైర్మన్ గా వ్యహరించారు. ఈ సమావేశములో ముఖ్య అతిధిగా కాకినాడ జిజిహెచ్ సూపెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి, గౌరవ అతిధులుగా ప్రముఖ న్యాయవాదులు జవహర్ అలీ, ఏజాజుద్దిన్, సాలార్ లు పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాదులు కృష్ణారావు, ప్రసన్న కుమార్, అల్తాఫ్ మొహమ్మద్ . నాగ జ్యోతి లు మరియు ప్రముఖ సాంఘిక సమాజ కార్యకర్త డి రమణ రాజు లు పాల్గొన్నారు. కార్యక్రమము అనంతరము వీరందరికీ ఘనంగా సత్కరించడమైనది. ఈ కార్యక్రమములో సభాధ్యకులు ఎండి హలీమ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజములో సామాజిక న్యాయము యొక్క ఆవశ్యకతను వివరిస్తూ దేశం లో మైనారిటి లు, వెనుక బడిన జాతుల విలువలు, స్వేచ్ఛా, వ్యక్తి గౌరము, భద్రత, ఆర్థిక సామాజిక పురోభి వృద్ధి వంటి ప్రాధమిక అంశాల విషయములో అత్యంత శ్రద్ధ చూపవలసిన ప్రభుత్వాలకు ఉన్నప్పుడే నిజమైన సామాజిక న్యాయము జరుగుతుందన్నారు. ప్రముఖ న్యాయవాదులు మాట్లాడుతూ నేడు సమాజం లో నేరాలు, ఘోరాలు జరగడానికి ప్రధాన కారణం సాంఘీక అసమానత, న్యాయము అమలు కాకపోవడమే అని వివరించారు. సామాజిక వేత్త డి రమణ రాజు మాట్లాడుతూ మానవుడిగా జన్మించిన ప్రతి వ్యక్తికి సామాజిక సమానత్వపు స్పృహ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పుర ప్రముఖులు, విద్యావేత్తలు, ఎంపీజే సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# ప్రతిష్టాత్మకంగా మారుతున్న పట్టభద్రులు ఎన్నిక

ప్రజాభూమి అమలాపురం

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నిక అధికార పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారింది. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎవరికి వారే విజయం మాదంటే మాదే అని చెపుతుంటే కూటమి ప్రభుత్వం నిలబెట్టిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తనదైన శైలి లో ప్రచారం సాగిస్తున్నారు. అధికార పార్టీకిసవాలుగా మారడంతో గెలుపేద్యేయంగా పట్టభద్రులు ను కలుస్తుమొదటి ప్రాధాన్యత ఓటు వేయా లని అభ్యర్థిస్తున్నారు. పోటీలో నిలబడ్డ అభ్యర్థులందరు ప్రచారంలో తగ్గేదే లేదంటు పోటీ పడుతున్నారు. ప్రచారం అయిదు రోజులు మాత్రమే ఉండటంతో ఉమ్మడి ఉభయ గోదావరిజిల్లా లలో కూటమి ప్రభత్వం ఆ పార్టీ శాసనసభ్యులకు పూర్తి భాద్యతలు అప్పగించింది. జనసేన బిజెపి తెలుగుదేశం కార్య కర్తలు ప్రతిష్టాత్మకంగా బావించి పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు ఓటు కలిగి ఇతర ప్రాంతాలలో ఉన్న పట్టభద్రులు ను సయితం తీసుకువచ్చి ఓటు వేసేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించే దిశగా ప్రయత్నాలు చేపడుతున్నారు. ఇది ఇలా ఉండగా పిడిఎస్‌యు అభ్యర్థి దిడ్డి రాఘవులు అధికార పార్టీ అభ్యర్థికి చెమటలు పట్టిస్తున్నారు. గతంలో జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే పట్ఠభద్రులు ఎవరిని గెలిపిస్తారో అంచనా వేయడం కష్టమేనం టున్నారు పరిశిలకులు. ప్రలోభాలకు లొంగరు కావున అంచనాలు వేయలేమంటున్నారు విశ్లేషకులు.

# విశ్రాంత వ్యాయామోపాధ్యుడు కాశీ విశ్వనాధ్ హఠాన్మరణం

ప్రజాభూమి అమలాపురం



అమలాపురంపట్టణానికి చెందిన విశ్రాంత వ్యాయామోపాధ్యుడు రంకిరెడ్డి కాశీ విశ్వనాధ్ గురువారం ఉదయం గుండె పోటుతో మరణించారు. ఆయన ఈ ప్రాంతంలో అనేక పాటశాలలో వ్యాయోమోపాద్యాయుడుగా పనిచేసిఅనేక మంది క్రీడాకారులను తయారు చేసారు.ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్ తండ్రి కావడంతో పలవురు నాయకులు దిగ్ర్భాంతికి గురయ్యారు. ఆయన హఠాన్మరణం పట్ల పట్టణానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు దిగ్ర్భాంతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు వారితో పాటుకోనసీమ జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్షులు అల్లాడ శరత్, మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ వెలిగట్ల లక్ష్మణరావు, కంచిపల్లి అబ్బులు, పబ్బినీడి సత్యనారాయణ, కల్వకొలను వెంకటరమణ, డాక్టర్. విష్ణుమూర్తి మరియు పట్టణ ప్రముఖులు వ్యాయోమోపాద్యాయులు నివాళులు లర్పించారు.

# యూనివర్సిటీ వీసీ ప్రసన్నశ్రీ కి విద్యాస్ఫూర్తి పురస్కారం ...!

## మోడరన్ అధినేత జీవి రావు చేతులమీదుగా అందజేత.

ప్రజాభూమి,రామచంద్రపురం.




ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ గా భాద్యతలు స్వీకరించిన డాక్టర్ ఎస్. ప్రసన్నశ్రీ ని మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ కి మోడరన్ ఫౌండేషన్ తరపున విద్యాస్ఫూర్తి పురస్కారం అందజేసారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రసన్న శ్రీ మాట్లాడుతూ మోడరన్ విద్యాసంస్థల ద్వారా లయన్ జి. వి రావు గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యను ఉన్నత ప్రమాణాలతో అందజేయడం అభినందనీ యమన్నారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మోడరన్ విద్యాసంస్థలతో తనకు గల అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.అనంతరం మోడరన్ అధినేత లయన్ జి. వి. రావు మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్ గా ప్రసన్న శ్రీ నియామకం విద్యారంగానికి గొప్ప స్ఫూర్తి అని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో ప్రసన్న శ్రీ మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని రావు ఈసందర్భంగా ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ...!





ప్రజాభూమి,కాజులూరు

శ్రీ పోలిశెట్టి లక్ష్మీ సుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ఫౌండేషన్ ద్వారా పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో శ్రీమతి డొక్కా సీతమ్మ ఆసరా పథకం తరపున రామచంద్రపురం నియోజవర్గంలో పాలుచోట్ల 12 కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈమేరకు గురువారం రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలంలో చేదవాడ గ్రామంలో దడాల లక్ష్మీ, కాజులూరు గ్రామంలో వడ్డీ సత్యవతి, మడికి సత్యం, శీలంకలో దాసరి ఏసురత్నం, బంధనపూడిలో దడాల లాజరు, రామచంద్రపురం మండలంవెంకటాయపాలెంలో ఓదూరులో తాతపూడి సామ్యూల్, చోడవరంలోఅయినవిల్లి సత్యనారాయణ, వెల్ల గ్రామంలో కొమరపు లక్ష్మీ, తిరి గంగాభవాని, తాటిపల్లి గ్రామంలోపల్లెల బాలు,తదితరగ్రామాల్లో ఆయా చోట్ల మరణించిన వారి కుటుంబ సభ్యులను ట్రస్ట్ ఛైర్మెన్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆదేశాలు మేరకు జనసేన పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ నియోజకవర్గం ట్రస్ట్ కోఆర్డినేటర్ గుబ్బల శ్రీనివాస్, కె.గంగవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు చిర్రా రాజకుమార్, పోలిశెట్టి పెదబాబు పరామర్శించి వారికి ట్రస్ట్ ద్వారా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ గోదావరి జిల్లాల పట్టబద్రుల ఎన్నికలకు సంబంధించి రివ్యూ మీటింగ్

ప్రజాభూమి,రాజమహేంద్రవరం



స్థానిక లా హాస్పిన్ హెూటల్లో గురువారం రాత్రి జరిగిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టబద్రుల ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ప్రచారం, గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసుకొని ఓట్లు అభ్యర్థించడం, పోలింగ్ రోజు గ్రాడ్యుయేట్ ఓటర్లను ఓటు వేసేందుకు ప్రోత్సహిస్తున్న తీరు, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కోసం జరుగుతున్న ప్రచారం తదితర అంశాలను వివరించారు.

# నన్నయ వీసీగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ

**వీసీకి ఘనస్వాగతం, పుష్పగుచ్చాలతో అభినందనలు**
**రాష్టంలో తొలి గిరిజన మహిళ వీసీ కావడం హర్షనీయం**
**వీసీ ఆచార్య సత్తుపాటి ప్రసన్నశ్రీ**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





విశ్వవిద్యాలయ ఉపకులపతిగా మొట్టమొదటి సారి గిరిజన మహిళను నియమించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలని, తొలి గిరిజన మహిళా విసిగా తాను బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందని, అందరి సహకారంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని వీసీ ఆచార్య సత్తుపాటి ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నూతన వీసీగా ఆచార్య సత్తుపాటి ప్రసన్నశ్రీ గురువారం బాధ్యతలను స్వీకరించారు. విశ్వవిద్యాలయానికి వీసీ హెూదాలో ఆచార్య ప్రసన్నశ్రీ తొలిసారిగా విశ్వవిద్యాలయానికి రావడంతో విశ్వవిద్యాలయ ఆచార్యులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా విశ్వవిద్యాలయ చాళుక్య ద్వారం వద్ద ఉన్న నన్నయ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే డా.బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత ఎన్.సి.సి. వారి గార్డ్ ఆఫ్ హానర్ ను స్వీకరించి, వీసీ ఛాంబర్ కు వచ్చి వేదపండితుల మంత్రోచ్ఛారణలు మరియు ప్రార్థనలతో వీసీ బాధ్యతలను స్వీకరించారు. విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థిని విద్యార్థులు మరియు కుటుంబ సభ్యులు వీసీ కి పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేశారు. క్యాంపస్ లోని ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాలలకు చెందిన అన్ని విభాగాల అధ్యాపకులు విభాగాల వారికి వీసీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కాకినాడ క్యాంపస్, తాడేపల్లిగూడెం క్యాంపస్ కు చెందిన అధ్యాపకులు మరియు ఉభయగోదావరి జిల్లాల్లోని నన్నయ అనుబంధ కళాశాలలకు చెందిన వారు వీసీకి శుభాకాంక్షలు అందించారు. అనంతరం వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మీడియా మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా నియమించిన ప్రభుత్వానికి, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు నాయకులకు, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తాను సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరం కోడల్ని అని, ఈ ప్రాంత విశ్వవిద్యాలయానికి వీసీగా రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. చదువుకోవడమే కష్టంగా ఉండే గిరిజన ప్రాంతం నుండి వచ్చి ఎన్నో కష్టాలను అధిరోహించి నేడు వీసీగా ఎదిగానని, విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలతో కష్టాలను అధిరోహించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. 23 సంవత్సరాలు ప్రొఫెసర్ గా అనుభవం ఉన్న ఏకైక మహిళగా తాను ఉన్నానని, గిరిజన బిడ్డగా ఎన్నో కష్టం విలువ తెలుసునని అన్నారు. తోటి మనిషికి సహాయం చేయడానికి ముందు ఉంటానని, శక్తివంచన లేకుండా కష్టపడి విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. తాను పని చేస్తానని, సిబ్బంది అందరితోను పని చేయిస్తానని, పని చేసేవారు మాత్రమే విశ్వవిద్యాలయం ఉంటారాని చెప్పారు. విశ్వవిద్యాలయం మనకు అన్నం పెట్టి తల్లితో సమానమని దీనిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ, రాష్ట్ర ప్రభుత్వాల విద్యావిధానాలు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ విద్యార్థులకు అందిస్తామని చెప్పారు. సాహిత్యం, కళలు పై తనకు మక్కువ ఎక్కువ అని సాంస్కృతిక రాజధాని అయిన రాజమంహేంద్రవరంలో వాటిని ప్రోత్సహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 6 న చలో విజయవాడ :మున్సిపాల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.

**ఏఐటీయుసి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు**
**కార్మికుల సమస్యలపై కమిషనర్ తో రెండు గంటలు చర్చలు**

ప్రజా భూమి ప్రతినిధి సామర్లకోట



సామర్లకోట మునిసిపల్ పారిశుధ్య విభాగం లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కమిషనర్ కృషి చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు కోరారు ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన ఆందోళన పిలుపులో భాగంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమర్లకోట శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. తాటిపాక మధు మాట్లాడుతూ ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుపరిస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమేపర్మినెంట్ పర్మినెంట్ చేయాలని, వీటిని ప్రైవేటు వ్యక్తులకు అంటే బడా కంపెనీలకు, ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పచెప్పుదామని మంత్రి వర్గ సభ్యుల అభిప్రాయాలు పత్రికల్లో ప్రకటించడంపై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆందోళన చేయాలని పిలుపునిచ్చిందని, ఆ పిలుపులో భాగంగానే ఫిబ్రవరి 24 నుంచి మార్చి 16 వరకు జరగనున్న అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంది జరగనున్న సందర్భంగా ప్రభుత్వం దృష్టికి మా సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటానికి కార్మికుల సనదిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 17 నుండి మార్చి 3 వరకు దశలు వారి ఆందోళన నిర్వహిస్తామని, మార్చి 6న చలో విజయవాడకు కార్మికులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ పారిశుద్ధ్య, ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంపుదల చేయాలని, ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీ కుఅప్పచెప్పద్దని, కాంట్రాక్టర్స్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, 15 సంవత్సరాల స్కూల్స్ స్వీపర్ల వేతనాల పెంచలేదని, సత్వరమే వీరి వేతనాలు పెంచాలని, ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన, రిటైర్మెంట్ అయినవారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగ కార్మికుల వలె అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలుకు పెంచాలని ,తదితర డిమాండ్ల సాధనకే ఫిబ్రవరి 24 వ తేదీన కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా జరుగుతుంది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె కిషోర్, పెద్దిరెడ్ల సత్యనారా యణ, కె బోదాకొండ, బొచ్చ శ్రీను మల్లిపూడి లక్ష్మి వరలక్ష్మి అజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వంతో రైతులు, రైతు కూలీలు మోసగించబడుతున్నారు

**గుంటూరు మిర్చి రైతుల విషయంలో ముఖ్యమంత్రి బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారు ...**
**వైయస్ జగన్ గుంటూరు మిర్చి యార్డు కు వెళ్ళడంతో ప్రభుత్వానికి కంగారు పుట్టింది**
**దీనిపై నిత్యం చేసే అబద్ధపు ప్రచారాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగించింది**
**మాజీ మంత్రి తూర్పుగోదావరి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడు**
**చెల్లుబోయిన గోపాలకృష్ణ**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




మిర్చి రైతుకు సరైన ధర లభించలేదని.ఒప్పుకుంటూ గిట్టుబాటు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మాజీ ముఖ్యమంత్రికి అవసరమైన భద్రతను ప్రభుత్వం ఎందుకు కల్పించలేకపోయిందని ప్రశ్నంచారు ప్రభుత్వంఇప్పటి వరకు గిట్టుబాటు ధర నిర్ణయించలేదు అని మంత్రులు చెప్పడం విడ్డూరం గా ఉంది.రైతు నష్టపోతున్నా గిట్టుబాటు ధర ప్రకటించకపోవడం ఎంత దారుణం అని ప్రశ్నించారు. క్వింటాల్ తర్వాత 11వేల 600 చొప్పున కొనుగోలు చేయాలని ఉద్యానవన శాఖ రిపోర్ట్ ఇచ్చింది.మార్కెట్ ఇంటర్వెన్షన్ లేకుండా రిపోర్టును పక్కన పడేశారు విమర్శించారు.తీవ్రమైన అసత్య ప్రచారానికి ఒడిగడుతున్నారని ఆరోపించారు.మాజీ మంత్రి తూర్పుగోదావరి జిల్లా వైసిపి అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ ఓ చిన్నారి వైయస్ జగన్ తో సెల్ఫీ తీయించుకోవటానికి ప్రయత్నిస్తే ఐ టి డి పి దారుణంగా టోల్ చేసింది. ఇలాంటి విమర్శలు ద్వారా, ప్రతిపక్షాల నోరు నొక్కడం ద్వారా పాలన కొనసాగించాలనుకోవడం కరెక్ట్ కాదన్నారు ప్రతి పక్ష నేత సమస్యలను పరిశీలించడానికి వెళ్ళినా కేసు పెట్టాలని నిర్ణయం తీసుకోవడం దారుణం... కేవలం వైఎస్ జగన్ గుంటూరు మిర్చి యార్డు పర్యటన వల్లే చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు .వైయస్ జగన్ చేసిన పర్యటన వల్ల ప్రభుత్వానికి వణుకు పుట్టింది. ప్రభుత్వ బాధ్యతలను విస్మరించి పాలన సాగిస్తున్న ప్రభుత్వం విఫలమైందనటానికి ఇదో ఉదాహరణ అధికారపక్షం ఎక్కడ సమస్యలు పరిష్కరించకపోయినా, ప్రతిపక్షం మేలు కొలుపుతూనే ఉంటుందన్నారు. ప్రజలు ప్రభుత్వ తీరును అర్థం చేసుకున్నారు.ప్రభుత్వంఅనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రజలు క్షమించరు అన్నారు.

# చత్రపతి శివాజీ కబడ్డీ టోర్నమెంట్ విజేతగా గోకవరం టీమ్...

## విజేతలకు నగదు బహుమతి, ట్రోపీలను అందజేసిన కంబాల శ్రీనివాసరావు

ప్రజాభూమి గోకవరం





చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, చత్రపతి శివాజీ ఫాలోవర్స్ పర్యవేక్షణలో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణంలో ఈ నెల 13వ తేదీన అంగరంగ వైభవంగా ప్రారంభించిన, కబడ్డీ టోర్నమెంట్ బుధవారం రాత్రి ముగిసింది. ఫైనల్ పోటీలు పోటా పోటీగా జరిగాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి, క్రీడాకారులు, ప్రేక్షకులు అధిక సంఖ్యలో తరలివచ్చి, ఈ పోటీలను వీక్షించారు. తొలిత చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం, స్వాతంత్ర్య పోరాటంలో చత్రపతి శివాజీ చేసిన సేవలను కొనియాడారు. ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అవలంబించుకోవాలని సూచించారు. ఫైనల్ పోటీల్లో చత్రపతి శివాజీ మహారాజ్ వారియర్స్ గోకవరం టీమ్, గంగంపాలెం టీమ్లు పోటీ పడగా, చత్రపతి శివాజీ మహారాజ్ వారియర్స్ గోకవరం టీమ్ విజేతగా నిలిచింది. పోటీల్లో క్రీడాకారుల స్ఫూర్తిని మెచ్చి మొదటిలో విజేతలకు కంబాల శ్రీనివాసరావు ప్రకటించిన, నగదు బహుమతి కన్న ఎక్కువ నగదును ప్రకటించారు. విన్నర్స్ కన్న ఫైనల్ వరకు పోరాడి ఓడినా టీమ్లకే ఎక్కువ ప్రైజ్ మనీని అందజేశారు. మొతటి విజేత గోకవరం టీమ్ కి 25,000 వేలు, రెండోవ విజేత గంగంపాలెం టీమ్ కి 32,333, మూడో విజేత ఫజిల్లాబాదు టీమ్ కి 26,333 నాలుగోవ విజేత బావాజీపేట టీమ్ కి 20,333 రూపాయలు నగదు బహుమతితో పాటు ట్రోపీలను కంబాల శ్రీనివాసరావు అందజేశారు. అలాగే బెస్ట్ రైడర్ సాయి కుమార్ (గోకవరం), రెండు వేలు, బెస్ట్ డిఫెండర్ నాని (గంగంపాలెం) రెండు వేలు, బెస్ట్ ఆల్ రౌండర్ బాలు (ఫజీల్లాబాద్ )రెండు వేలు, అలాగే క్వాటర్ ఫైనల్స్ లో రన్నింగ్ టీమ్స్ కామరాజుపేట, శ్రీరంగపట్నం, గాదెలపాలెం, తుంగపాడు టీమ్లకు ఒక్కొక్కరికి 6,250 చొప్పున 25,000 వేలు నగదు బహుమతి, ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రామసేన సభ్యులు వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, సతీష్, నరేష్, గణేష్, బీజేపీ దళిత యువత, తదితరులు పాల్గొన్నారు..

ప్రజాభూమి



## యూట్యూబ్ హాస్యనటులను సన్మానించిన చైర్మన్ ,మాజీ డైరెక్టర్

ప్రజాభూమి, పులివెందుల



రంగనాథ స్వామి ఉత్సవాల ముగింపు కార్యక్రమం లో భాగంగా పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ హాస్యనటులను రైతు బిడ్డ హరి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,పఠాన్, రాఘువేంద్రారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, శివారెడ్డి, మురళి, చిక్కని హరికుమార్, భాష లను గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీ కర్ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అంబకపల్లి నారాయణస్వామి, వాల్మీకి సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు అంబకపల్లె బాలుడు లు దుశ్శాల్వాలతో,పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో హాస్యనటులు ఉండడం చాలా సంతోషంగా ఉంద న్నారు. మీరు యూట్యూబ్ చానల్లో తమదైన శైలిలో చిన్న చిన్న లఘు చిత్రాలు తీస్తూ అందరిని నవ్విస్తూ కొన్ని లక్షల మంది ప్రేక్షకుల మనసులను దోచుకున్నారు. వీరు చేసే హాస్య లఘు చిత్రాలు అప్లోడ్ చేయడం కొంచెం లేట్ అయినా ప్రేక్షకులు తమ తపనను ఆపుకోలేక వీరికి ఫోన్ చేసి ఎందుకు కొత్త వీడియోలు అప్లోడ్ చేయడం లేట్ అయిందని అడిగేంత ప్రేక్షకులను సంపాదించుకు న్నారు. వీరు గతంలో మంజునాథ్ రెడ్డి డైరెక్షన్లో మా ఊరి సినిమా లో కూడా నటించడం జరిగిందన్నా రు. వీరందరూ ఇంకా పైపైకి ఎదగాలని ఆకాంక్షిస్తు న్నట్లు బాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, మాధవాచారి, దశరథ రామి రెడ్డి,జేసియస్ ఇంచార్జ్ చంద్రమౌళి, తదిత రులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో నలంద విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీ పంలో ఉన్న నలంద పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 17 మందికి జాతీయ స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో బంగారు పథకాలు సాధించాలని కరస్పాం డెంట్ బి. సోమేశ్వర్ రెడ్డి , ప్రిన్సిపల్ బి.వెంకట స్వామి రెడ్డి లుతెలిపారు. ఈ సందర్భంగా వారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఒలంపియాడ్ పరీక్షల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల కు పోటీ పరీక్షలపై అవగాహన పెంపొందుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజిత, హెడ్మాస్టర్ సర్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## కెవిపి రామచంద్రరావు ను మర్యాదపూర్వకంగా కలసిన



### పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

కెవిపి రామచంద్ర రావు ను పులివెందుల నియోజ క వర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని పార్టీ విషయాలను ధ్రువ కుమార్ రెడ్డిని అడిగి ఆయన తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని ధ్రువకుమార్ రెడ్డి కి సూచించారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజల, అన్నదానం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్ట మొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో మాఘమాస గురు వారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనా మార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెం దులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక రంగంలో కొత్త మైలురాయి- కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె




సాంస్కృతిక రంగంలో కొత్త మైలురాయిని చేరుకోవడమే కాకుండా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత, కృషి, సమూహ భావనకు ఒక ప్రశంసార్హమైన గుర్తింపుగా నిలిచినట్లు శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి అన్నారు. ఈనెల 9 నుంచి 19 వరకు హైదరాబాద్ నందు సమతా కుంభ్ -2025 మహోత్సవం స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచిందన్నారు. విద్యార్థినీల మహాబృంద నాట్య ప్రదర్శన విజయం సాధించి, గిన్నీస్ బూక్, ఇండియన్ బూక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం దక్కించుకుందన్నారు. తమ పాఠశాల నుంచి 30 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వివరించారు. తమ నృత్యం ద్వారా నైపుణ్యాన్ని ప్రదర్శించారన్నారు. సాంస్కృతిక జ్ఞానం, సమగ్రత, సమరసతను ప్రతిబింబించే గొప్ప ఉదాహరణ అని అభిప్రాయపడ్డారు. అలాగే విద్యార్థుల ప్రతిభ, ప్రదర్శనల పట్ల కరస్పాండెంట్ హర్షం వ్యక్తం చేసి, సమతా కుంభ్ లో తమ విద్యార్థుల ప్రదర్శన పట్ల గర్వంగా ఉందన్నారు.

## ఇంటి ముంగిటకే కెనరా బ్యాంకు సేవలు

ప్రజాభూమి, పులివెందుల



కెనరా బ్యాంక్ ప్రజల సౌకర్యార్థం బ్యాంకు సేవలను ప్రజలు ముంగి టకు తీసుకొస్తున్నామని కెనరా బ్యాంక్ రీజనల్ కార్యాలయ డివిజనల్ మేనేజర్ విలియం కుమార్, డివిజనల్ మేనేజర్ కృష్ణ చైతన్య లు అన్నారు గురువారం రీజనల్ మేనేజర్ మురళీమోహన్ ఆదేశానుసారం కెనరా బ్యాంక్ రీజనల్ కార్యాలయ డివిజనల్ మేనేజర్ విలియం కుమార్, డివిజనల్ మేనేజర్ కృష్ణ చైతన్య వారి సిబ్బంది ప్రజలకు,వర్తకులకు డిపాజిట్ల పైన లోన్స్ పైన డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. బ్యాంకు సేవల సంబంధించి బ్యాంకు కల్పించనున్న వివిధ సేవలను ప్రజలకు అర్థమయ్యేలా తెలియ జేశారు. ప్రజలకు ఇన్సూరెన్స్ భయం కానుంటే పెన్షన్ సదుపాయం ఇటువంటి ఎన్నో సేవలను కెనరా బ్యాంకు ప్రజలకు సేవలు అందిస్తున్నదని, ఇటువంటి సేవలు ప్రజలు వినియోగించుకుంటే కుటుంబానికి మీకు ఎంతో ఆదరవు ఉంటుందని పట్టణంలోని మెయిన్ బజార్, ముద్దనూరు రోడ్డు, అంబకపల్లి రోడ్డు,పార్నపల్లి రోడ్డు, అమ్మవారి శాల వీధి వివిధ దుకాణాల యజమానులకు కెనరా బ్యాంకు సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం

**పులివెందుల ఉప ఎన్నిక,మున్సిపాలిటీ అభివృద్ధి గురించి బీటెక్ రవి మాట్లాడడం విడ్డూరం**

**జగన్మోహన్ రెడ్డి ,అవినాష్ రెడ్డి మీద గెలిస్తే రాజకీయ సన్యాసం**

**23వ వార్డు ఖాళీగా ఉంది పోటీ చేసి గెలువు**

**బీటెక్ రవి పై మండిపడ్డ వైకాపా నాయకులు**

ప్రజాభూమి, పులివెందుల



తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, పులివెందులలో జగన్మోహన్ రెడ్డి,అవినాష్ రెడ్డి మీద గెలిచే దమ్ము బీటెక్ రవి మీకు ఉందా అని, అభివృద్ధి అంటే ఏమిటో నీకు తెలుసా అని, పేకాట ఆడడం తప్ప నీకు ఏమి తెలుసు అని, పులివెందులలో 23 వ వార్డు కౌన్సిలర్ ఖాళీగా ఉందని ఆ వార్డు గెలిచి చూపించాలని, వైయస్ జగన్మోహన్ రెడ్డి అవినాష్ రెడ్డి ల మీద గెలిస్తే రాజకీయ సన్యాసం చేస్తామని మున్సి పల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, జడ్పిటిసి కోగటం బయపు రెడ్డి ,మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, నూర్ భాషా రాష్ట్ర సంఘ అధ్యక్షుడు రసూల్, సింహాద్రిపురం ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి, తొండూరు వైకాపా నాయకులు రవీంద్రారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, అంబక పల్లె బాబు రెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లె కిషోర్ లు అన్నారు. గురువారం జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావే శంలో వారు మాట్లాడుతూపులివెందులలో చివరగా ఆగిన అభివృద్ధిని కొనసాగించే ఆలోచన లేదు కానీ ప్రతి సారి పులివెందుల ఉపఎన్నిక గురించి మాట్లాడటం నీ సంకుచిత్వానికి దురాశ కు నిదర్శనం అన్నారు. పులివెందుల ప్రజలే కాదు చుట్టుపక్కల జిల్లాల ప్రజలు కూడా పులివెందుల ను చూసి బహుగొప్పగా కితాబు ఇస్తున్న కూడా స్వార్థ రాజకీయాల కోసం పులివెందుల ప్రతిష్ట ను దిగజార్చేలా నీచంగా వ్యవహరిస్తున్నావు అని బీటెక్ రవి పై మండిపడ్డారు. పదే పదే పులివెందుల నీళ్ల గురించి మాట్లాడుతున్న నువ్వు పులివెందుల లో ఎక్కడ నీళ్లు రాలేదో చెప్పాలని త్రాగునీటి వ్యవస్థ అనేది ఒక నిరంతర ప్రక్రియ అని, మోటార్ లు పైప్ లు మరమ్మత్తులు చేస్తూ మళ్లీ ప్రజలకు నీరు అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు.

ఇకపోతే పులివెందుల కు కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పురపాలక సాధారణ నిధులు , ఆర్థిక సంఘం నిధులు తప్ప ఒక్క రూపాయి ప్రభుత్వం నుంచి విడుదల చేయించిన పాపాన మీరు పోలేదు అని వారు అన్నారు. నోరు తెరిస్తే అబద్దాలు చెబుతూ పులివెందుల ను భ్రష్టు పట్టించడం నీకు ఆనవాయితీగా మారిందన్నారు. ఇక పదే పదే నువ్వు చెప్తున్న మేఘ సంస్థ ప్రాజెక్ట్ కూడా జగన్ హయాంలో పురుడు పోసుకొని 85 శాతం పనులు పూర్తిచేసుకోగా మిగిలిన పనులకు నిధులు కూడా జగన్ మోహన్ రెడ్డి చివర్లో విడుదల చేసిన నిధులే క్యారీ ఫార్వార్డ్ చేసి దానిని కూడా మీ గొప్పగా చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు. ఒకవేళనిజంగా ఉపఎన్నిక వస్తే నువ్వు నీ అనుచరుల ఆగడాలతో నీకు టికెట్ ఇస్తారో ఇవ్వరో ఆలోచించుకో, నీ ఆగడాలు చూడలేక పులివెందుల ప్రజలు నిన్ను ఛీ కొడుతున్నారు అన్నారు. కనీసం డిపాజిట్ కాదు కదా , డిపాజిట్ లో సగభాగం అయినా రాకుండా ప్రజలే నీకు బుద్ధి చెప్పాలని గట్టిగా నిర్ణయించుకున్నారు అని వారు అన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసు లోచేయని తప్పుకు అవినాష్ రెడ్డి తో పాటు ఆయన తండ్రి, దేవి రెడ్డి శంకర్ రెడ్డి ,భారత చట్టాలకు న్యాయ వ్యవస్థకు సహకరిస్తూ ఉన్న కేవలం నీ రాజకీయ ఉనికి కోసమే వివేకానంద రెడ్డి హత్య కేసు గురించి ఎక్కువగా ఫోకస్ చేసి మాట్లాడుతున్నావ్ అన్నారు. ఎందుకంటే ఆ సబ్జెక్ట్ లేకుంటే నీకు నీ పార్టీ లో , రాష్ట్రం లో ఎక్కడ గుర్తింపు ఉండదు అన్నారు. స్వయంగా నువ్వే శంకర్ రెడ్డి నాకు వ్యక్తిగత శత్రువు అని చెప్పుకొనే నువ్వే ఆయన మీద కోపంతో అధికారాన్ని అహాన్ని అడ్డుపెట్టుకొని డాక్టర్ వృత్తి లో ఉన్న 33 ఏళ్ళ వయస్సు గల ఆయన కొడుకు ను కూడా ఇరికించాలని చూస్తు న్నావు అన్నారు. ఎప్పుడో జైల్ లో జరిగిన సంఘ టన అంటూ ఒకసారి 20 కోట్ల డబ్బుతో బ్యారక్ లోకి వెళ్లినట్లు మరోసారి బెదిరించినట్లు ఇలా ఎలా పడితే అలా స్క్రిప్ట్ రాసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నది నువ్వు కాదా అన్నారు. జగన్ మోహన్ రెడ్డిని మాట్లాడే అర్హత నీకు ఉందా అని వారు ప్రశ్నించారు. అసలు జగన్ మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత నీకు ఉందా అని వారు మండిపడ్డారు. ఎవ్వరైనా నా సొంత నియోజక వర్గం అని గొప్పలు చెప్పుకుం టారు కానీ నీ పదవి పిచ్చితో పదే పదే పులివెం దుల ప్రతిష్ట ను దిగజార్చే నువ్వు ఈ సారి డిపాజిట్ కూడా రాకుండా గల్లంతు అవ్వడం ఖాయం అన్నారు. ఇప్పటికైనా అధికారం ఉంది కదా అని అహంకారం తో దుర్మార్గపు రాజకీయాలు మానుకొని అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో దశరథ రామిరెడ్డి, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు 30, దేవస్థానానికి భారీ గేట్లు వితరణ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు భారతి సిమెంట్ కంపెనీ 30 భారీ గేట్లను వితరణ గా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా భారతి సిమెంట్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ శాఖ, మల్లారెడ్డి మార్కెటింగ్ అధికారి కొండల్ రెడ్డి , మేనేజర్,ప్రతాపరెడ్డి లు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ సిఐ హాజీ వలి కి నూతనంగా ఏర్పాటు చేసిన భారీ గేట్లను ప్రారంభించి వారికి వితరణగా అందజేశారు, అలాగే పాత బస్టాండ్ లో వెలిసిన పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయానికి కూడా ఐదు భారీ గేట్లను భారతి సిమెంట్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా భారతీయ సిమెంట్ తరఫున ప్రతి ఏడాది ఏదో ఒక రూపంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నమన్నారు. అందులో భాగంగా సుమారు30 భార్య గేట్లను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తో పాటు వెంకటేశ్వర స్వామి ఆలయానికి భారీ గేట్లను వితరణంగా ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు భారతి సిమెంట్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికి ఇంటి స్థలాలు ఇస్తాం

ప్రజాభూమి పోరుమామిళ్ల:



అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలాలు ఇస్తామని తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రంపోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల్లో ప్రస్తుతం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తహశీల్దార్ ను కలిసి ఇంటి పట్టాలు మంజూరు చేయమని వినతిపత్రం అందజేశా రు. అందుకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేస్తామన్నారు. దాదాపు 40 మంది జర్నలిస్టులు ఉన్నారని వారికి ప్రభుత్వ పరంగా,యాజమాన్యం ఎలాంటి సాయం లేదని కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక తెలుగుదేశం పార్టీ బద్వేలు నియోజకవర్గ సమ న్వయకర్త రితీష్ రెడ్డి మమ్ములను గుర్తించి ఇంటి స్థలాలు మంజూరు హామి ఇచ్చారని,వారి హామీ మరి యు ప్రభుత్వ నిబంధనల మేరకు మాకు మీరు ఇంటి స్థలాలు మంజూ రు చేసి ఆ ద ు కో వా ల ని జర్నలిస్టులు కోరారు. అందుకు ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని అందరికి న్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పిచ్చి కుక్క స్వైర విహారం-ఇద్దరు చిన్నారులపై దాడి

ప్రజాభూమి పోరుమామిళ్ల:





పిచ్చి కుక్క దాడిలో 2 చిన్నారులకు గాయాలైన ఘటన కలసపాడు మండలం ఎగువ రామాపురం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఓ పిచ్చి కుక్క విధులు వెంట తిరుగుతు నడచుకుంటూ వెళ్తున్న చిన్న పిల్లల పై వెంట పడి దాడి చేసింది . ఈ దాడిలో రామాపురంలో నివాసం ఉంటున్న మహబూబ్ భాష కుమార్తె , మనహ అఫ్రీనా ఒక సంవత్సరం 5 నెలల పాపకు , అలాగే వనిపెంట గ్రామానికి చెందిన ఆయన్ 3 సంవత్సరాల అబ్బాయి తన అవ్వగారి గ్రామమైన ఎగువ రామాపురంకి గురువారం రావడం జరిగింది. వచ్చిన రోజే ఈ సంఘటన జరగడం త్రీవ ఆందోళన చెందుతున్నారు. వీరికి కలస పాడు ఆరోగ్య కేంద్రంకు తీసుకొని వెళ్ళగా సకాలములో వైద్యులు స్పందించడం జరిగింది. స్థానికులు కర్రలతో పిచ్చి కుక్కను కొట్టి హతమార్చారు. ఈ కుక్క మరో రెండు కుక్కలను కరిచిందని స్థానికులు తెలిపారు. ఆ రెండు కుక్కలతో కూడా ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ మధ్య కాలంలో ఎగువ రామాపురం గ్రామానికి చెందిన 30 సంవత్సరాల యువకునికి కుక్క కరిస్తే సుమారు 10కుట్ల వరకు పడినవి అంటే అర్థం చేసుకోవచ్చు . పలుమార్లు స్థానికులు సంబంధిత అధికారులకు తెలియచేసిన అధికారులు స్పందించడం లేదునని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించలని కుక్క కాటు భాదితులు , గ్రామస్తులు, కోరుతున్నారు.

## ఎస్సార్ఐటీలో ల్యాబ్ మాన్యువల్స్ ఆవిష్కరణ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సివిల్ హెచ్. ఓ.డి సురేష్ బాబు, ఈఈఈ హెచ్. ఓ.డి డా. ఏ.వేంకటేశ్వర రెడ్డి, మెకానికల్ హెచ్. ఓ.డి డా.బి.నారాయణ రెడ్డి, ఈసిఈ హెచ్. ఓ.డి డా.డి.శివ, సి.ఎస్.ఈ హెచ్. ఓ.డి డా.వై. సుబ్బారెడ్డి, హెచ్%డ%ఎస్ హెచ్. ఓ.డి రాజశేఖర్ రెడ్డి లు ఐ.ఎస్.బి.ఎన్ నెంబర్ తో ల్యాబ్ మాన్యువల్స్ పబ్లిష్ చేయడము జరిగింది అని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. వీటిని కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ లు మాట్లాడుతూ వీటి వలన విద్యార్థులకు పబ్లికేషన్ చేయడం, అడిషనల్ ఎక్సపెరిమెంట్స్ కు కావలసిన సమాచారంతో పాటు రీసెర్చ్ మరియు స్టూడెంట్ ప్రాజెక్ట్స్ మున్నగు విషయాల పట్ల అవగాహన పై భవిష్యత్తులో చాలా దోహదపడుతుందని వివరించారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్ వీరకుమార్ రెడ్డి విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఓ.డి., విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్సిడీ లోన్ల విషయంలో తాను ఏ ఒక్కరికీ సిఫారసు చేయడం లేదు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

సబ్సిడీ లోన్ల విషయంలో తాను ఏ ఒక్కరికీ సిఫారసు చేయడం లేదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి స్పష్టం చేశారు. బిసి, ఓసి, ఈబిసి లోన్లు వారి వారి సామర్థ్యాన్ని బట్టి బ్యాంకు ద్వారా లోన్లు ఇచ్చి వారి ఆర్థిక సహాయం కోసం స్వయం ప్రతిపత్తి కల్పించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తున్నానని వివరించారు. 2 మండలాలు, మున్సి పాలిటీకి కలిపి 327 లోన్లు మాత్రమే వచ్చాయని, కాగా ఆశా వాహుల సంఖ్య వేలల్లో ఉన్న కారణంగా ఎవరికి సిఫారసు చేయ దల్చలేదని తెలిపారు. కావున ప్రభుత్వ అధికారులే పారదర్శకంగా నిర్ణ యం తీసుకొని లబ్ధిదారులందరికీ న్యాయం చేయవలసిందిగా కోరారు.

## మహాశివరాత్రి రోజున పార్వతీ సమేత నగరేశ్వర స్వామి కళ్యాణం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

ఈనెల 26వ తేదీ బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అమ్మవారి శాలలో శ్రీ పార్వతీ సమేత శ్రీ నగరేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము జరుగుతుందని ఆర్యవైశ్య సభ ప్రొద్దుటూరు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బుశెట్టి రామ్మోహన్ రావు, మురికి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాత్రి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పార్వతీదేవికి సహస్త్రనామ కుంకుమార్చన జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని సూచించారు.

ప్రజాభూమి



## ప్రమాదాలను అరికట్టేందుకు
## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఎస్సై డాక్టర్ రాజమోహన్ రావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం వికరంపల్లి సమీపంలోని ప్రధాన రహదారిపై మిర్చి కూలీల మినీ వాహనం రోడ్డు ప్రమాదం జరిగి ఇద్దరు మహిళా కూలీలు చనిపోవడం పలువురికి గాయాలు కావటం అందరికీ తెలిసిన విషయమే ఈ నేపథ్యంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎస్ఐ రాజమోహన్ రావు ఆటో డ్రైవర్లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రధానంగా పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో ఎక్కించడం వల్ల తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు అంతేకాకుండా డ్రైవర్ పక్కన ప్రయాణికులు కూర్చోవడానికి వీలు లేకుండా రెండువైపులా సీట్లను తొలగించారు . ఆటోనడిపేటప్పుడుమద్యంసేవించరాదని డ్రైవర్లకు అవగాహన కల్పించారు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజకుమార్ ,హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ కోటి నాయక్ పాల్గొన్నారు.

## మార్కండేయ స్వామిశివరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరణ
### నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇన్చార్జి కందుల రామిరెడ్డి చేతుల మీద ఆవిష్కరణ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలో వెలసి ఉన్న శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామివారి శివరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ను నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ అర్చకులు వేలూరి ఆంజనేయ శర్మ వరుణ్ తేజ శర్మ ఆలయ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు స్వామివారి భక్తులు పాల్గొన్నారు. ఈనెల 24వ తారీఖు నుండి మార్చి ఐదో తారీకు వరకు ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయి26.2.25తెల్లవారుజాముననాలుగు గంటలకు శ్రీ మార్కండేశ్వర స్వామివారికళ్యాణంఅంగరంగవైభవంగా జరుగును. మార్చి మూడో తారీఖున రథోత్సవం కన్నుల పండుగగనిర్వహించబడతుంది.పై కార్యక్రమంలో అన్ని మార్కాపురం శాసనసభ్యులు శ్రీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని ఆలయ ఈవో ఈదురు చెన్నకేశవరెడ్డి తెలిపారు.

## వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్ల కేటాయించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పెద్దారవీడు మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో. ధర్నా .2025-26వసంవత్సరముల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టు కొరకు 2000 కోట్లు కేటాయించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈరోజు పెద్దారవీడు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తాసిల్దార్ షేక్ ఖలీల్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాకు హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి. సోమయ్యమాట్లాడారు. వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం తీవ్రంగా వెనుకబాటుకు గురైన విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసిన వెలుగొండ ప్రాజెక్టు విషయంలో తగిన శ్రద్ధ వహించడం లేదన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మా హయాం లోనే ప్రాజెక్టును పూర్తి చేస్తామంటూ వాగ్దానాలు చేస్తున్నారు తప్ప, ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప ప్రాజెక్టు పూర్తి కావడం లేదు అన్నారు ప్రజల పరిస్థితులు బాగుపడటం లేదని రైతుల అప్పుల పాలు కావడం ఆగటం లేదని,రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని కరువుచాయలు నిరంతరం పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు మొదటి టన్నెల్ పూర్తయిందని నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ పరిహారం చెల్లించినట్లయితే వెంటనే ప్రాజెక్టులోకి నీరు చేరే అవకాశం ఉందని అన్నారు. కావున వెంటనే ఈ బడ్జెట్లో 2000 కోట్ల రూపాయల కేటాయించి నిర్వాసితుల కారణాలు ప్యాకేజీ చెల్లించి స్వల్పమైన నిర్మాణ పెండింగ్ పనులను పూర్తి చేసి ఈ సంవత్సరం వరద సీజన్ నాటికి పూర్తి అయిన మొదటి సొరంగం ద్వారా ప్రాజెక్టులోకి నీరు విడుదల చేయాలని ఈ సందర్భంగా సోమయ్య డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్దారవీడు రైతు సంఘం మండల కార్యదర్శి వెన్న కాశిరెడ్డి, నిర్వాసితుల సంఘం నాయకులు గోరంట్ల అశోక్ రెడ్డి, రామవత్ ఠాగూర్ నాయక్, గుడ్డెపు సుమంత్తుగ్గిరామయ్య, రైతులు అల్లువీరారెడ్డి, గొట్టంసుబ్బారెడ్డి,మూడ మంచు సుబ్బయ్య, కోలగట్ల శంకర్ రెడ్డి పొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి కోలగట్ల సుబ్బారెడ్డి తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హైస్కూల్ ప్లస్ టూ విధానం కొనసాగించాలి
### - మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవికి వినతిపత్రం

ప్రజాభూమి, వేంపల్లె



హైస్కూల్ ప్లస్ టూ విధానాన్ని కొనసాగించాలని పిజీటీ అధ్యాపక రాష్ట్ర కన్వీనర్ చెరుకూరు శ్రీనివాసులు కోరారు. ఆ మేరకు గురువారం పీజీటీ రాష్ట్ర, జిల్లా అధ్యాపక బృందం మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని 292 హైస్కూల్ ప్లస్ టూ లలోని 1752 మంది పిజీటీ అధ్యాపకులు బాలిక విద్యను కొనసాగించేందుకు పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే జడ్పీ మేనేజ్మెంట్ పాఠశాలల్లో పనిచేస్తున్న 50 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతి అవకాశం కల్పించాలని కోరారు. పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు పదోన్నతి పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం పనిచేస్తున్న 1752 మందిని కొనసాగించేలా, మిగతా పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేసే విధంగా కృషి చేయాలని బిటెక్ రవిని విన్నవించారు. దీంతో స్పందించిన మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్తామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, పీజీటీ జిల్లా అధ్యక్షుడు ఆవులవెంకట్, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ రెడ్డి, పీజీటీ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన శ్రీశైలం వెళ్లే భక్తులకు ఉచితంగా ఔషధాలు పంపిణీ చేసే కార్యక్రమం ప్రారంభం..
### ఏలూరి లక్ష్మిదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ. పాల్గొన్న శివాజీ క్షేత్రం ప్రతినిధులు, బీజేపీ నేతలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శ్రీశైల మహాక్షేత్రంలో జరిగే.మహాశివరాత్రిబ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనం కోసం నడకదారిన శ్రీశైలం వెళ్లే శివ భక్తులకు ఉచితంగా పలు రకాల ఔషధాలు పంపిణీ చేసే కార్యక్రమం ప్రారంభం అయింది. ఏలూరి లక్ష్మిదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నల్లమల అడవిలో దామర్లకుంట వద్ద ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అయింది. ప్రముఖ ఔషధ తయారీ సంస్థలైన లీ ఫార్మా లిమిటెడ్, మరియు ఎస్సార్సీ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఇస్కాన్ ధార్మిక సంస్థ ద్వారా ఈ ఔషధాలు అందిస్తున్నారు. ఈ పంపిణి కార్యక్రమం మార్చి 2 వరకూ కొనసాగుతుంది. కాలిబాటన వెళ్లే భక్తులు.. ఒళ్ళు నొప్పులు మరియు దగ్గు, జలుబు, జ్వరం వంటి జబ్బులకు గురికాకుండా ఈ మందులను అందిస్తున్నారు. అంతేకాదు గుండెజబ్బులు, షుగర్ వ్యాధి, ఆస్తమా వ్యాధిగ్రస్తులకు కూడా మందులు అందుబాటులో ఉంచినట్టు ఏలూరి లక్ష్మిదేవి చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ పారిశ్రామికవేత్త, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి వెల్లడించారు. కాగా ఆయన పర్యవేక్షణలో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో పెద్దఎత్తున వాలంటీర్లు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి శ్రీశైలం శివాజీ స్ఫూర్తి కేంద్రం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సోమయాజుల నాగేశ్వర్ రావు, ప్రకాశం జిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గెం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గ్రందే సత్యం, మరియు దోర్నాల, పెద్దారవీడు మండల బీజేపీ కన్వీనర్లు వీరారెడ్డి, కోటిరెడ్డి, అలాగే బీజేపీ నాయకులు అశోక్ రెడ్డి, తంగిరాల సీతారెడ్డి, ట్రస్ట్ సభ్యులు డి. సాయి నవీన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలని వేదవ్యాస డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వర రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వాసవి కళ్యాణ మండపంలో వేదవ్యాస కాలేజ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే అనుకున్నది సాధించవచ్చని ఫలితంగా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని వివరించారు. డిగ్రీ తర్వాత సాఫ్ట్వేర్ రంగంతో పాటు ఐఏఎస్, ఐపీఎస్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో రాణించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. తల్లిదండ్రులు గౌరవాన్ని నిలబెట్టాలని తెలిపారు. అనంతరం కళాశాల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని అప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. అధ్యాపకులు సుబ్బయ్య, కోదండపాణి మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో జరిగే క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో ఉద్యోగాలు సాధించి వేదవ్యాస డిగ్రీ కళాశాలకు జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని చెప్పారు. మాదాసు మురళి మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించడం ఎంతో ముఖ్యమని సూచించారు. అనంతరం నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. నాగరాజు, యాసిన్, రామలక్ష్మి రెడ్డి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విధ్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ- ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
### - టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక ఏపి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. గురువారం జిల్లా అంధ్వత నివారణలో భాగంగా టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి హాజరై తన చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరికీ చక్కటి ఆరోగ్యంతో పాటు, ఉచిత కంటి వైద్య చికిత్స, కంటి అద్దాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుండడం విద్యార్థులకు వరంలాగా మారిందన్నారు. కంటి సమస్యలు ఉన్న వారికి కంటి వెలుగు పథకం కింద వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ జోగి రెడ్డి, పిహెచ్సి వైద్యులు డాక్టర్ గురవయ్య, నిజాముద్దీన్, పాఠశాల ప్రిన్సిపాల్ సుగుణమ్మ, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, జిల్లా కార్యదర్శి జయరామి రెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్, బాల స్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, సుధాకర్ రెడ్డి, శేషారెడ్డి, తెలంగాణవలి, మహమ్మద్, రెడ్డి కిషోర్, బాలకృష్ణారెడ్డి, జబిబుల్లా, వేమాకుమార్, డక్కారమేష్, ఫయాజ్, శ్రీను, భాస్కర్, యాసిన్, రాహుల్, జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్, తదితరులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల కోసం ఏంజెల్ పొదుపు ఖాతా- కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు

ప్రజాభూమి, వేంపల్లె



మహిళల కోసం కెనరా బ్యాంక్ ఏంజెల్ పొదుపు ఖాతాను ప్రవేశపెట్టినట్లు వేంపల్లె శాఖ మేనేజర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. గురువారం కెనరా బ్యాంక్ కీ సంబంధించి పట్టణంలో డోర్ టూ డోర్ క్యాంపెన్ నిర్వహించారు. ప్రజలకు, ఖాతాదారులకు బ్యాంక్ సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ తమ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ మురళి మోహన్ ఆదేశాల మేరకు ఖాతాదారులకు అందిస్తున్న సేవలు, ఇతర ప్రత్యేక స్కీంలపై అవగాహన కల్పించేందుకు డోర్ టూ డోర్ క్యాంపెన్ నిర్వహించినట్లు తెలిపారు. అలాగే మహిళల కోసం ప్రత్యేకంగా ఏంజెల్ పొదుపు ఖాతా పేరుతో రూ.5 వేల యావరేజ్ బ్యాలెన్స్ తో రూ. 3 లక్షల వరకు ఉచిత క్యాన్సర్ ట్రీట్మెంట్ కీ అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అన్ని వర్గాల సంక్షేమ ఆర్థికాభివృద్ధికీ కెనరా బ్యాంక్ పలు సేవలందిస్తుందని, వాణిజ్య, వ్యవసాయ, కుటీర, పరిశ్రమలకు, చేతి వృత్తిదారులకు, మహిళా ఆర్థిక అభివృద్ధికి పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ లోన్ల విషయంలో తాను ఏ ఒక్కరికీ సిఫారసు చేయడం లేదు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

సబ్సిడీ లోన్ల విషయంలో తాను ఏ ఒక్కరికీ సిఫారసు చేయడం లేదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి స్పష్టం చేశారు. బిసి, ఓసి, ఈబిసి లోన్లు వారి వారి సామర్థ్యాన్ని బట్టి బ్యాంకు ద్వారా లోన్లు ఇచ్చి వారి ఆర్థిక సహాయం కోసం స్వయం ప్రతిపత్తి కల్పించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తున్నానని వివరించారు.

2 మండలాలు, మున్సిపాలిటీకి కలిపి 327 లోన్లు మాత్రమే వచ్చాయని, కాగా ఆశావాహుల సంఖ్య వేలల్లో ఉన్న కారణంగా ఎవరికి సిఫారసు చేయదల్చలేదని తెలిపారు. కావున ప్రభుత్వ అధికారులే పారదర్శకంగా నిర్ణయం తీసుకొని లబ్ధిదారులందరికీ న్యాయం చేయవలసిందిగా కోరారు.

## బిజేపిలో మహిళలకు మరోసారి దక్కిన గౌరవం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




భారతీయ జనతాపార్టీలో మహిళలకమహిళలకు మరోసారి గౌరవం లభించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి సి.వి. జయలక్ష్మి అన్నారు. గురువారం ఈ విషయమై ఆమె మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుభి మోగించి 27 సంవత్సరాల తరువాత అధికారాన్ని చేజిక్కించుకున్న తరుణంలో భారత రాష్ట్రపతి ఎన్నిక విషయంలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన విధంగానే అలాగే ఢిల్లీలోని శాలిబాగ్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి గెలుపొందిన రేఖా గుప్తను ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఎంపిక చేసి మరోసారి భారత ప్రధాని నరేంద్రమోడీ, అమిత్, జె.పి. నడ్డా మహిళా సాధికారత, ప్రాధాన్యతకు భారతీయ జనతాపార్టీ ఎంత ప్రాముఖ్యత ఇస్తుందో తెలియచేస్తుందని వివరించారు. అలాగే ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఎన్నికైన రేఖా గుప్తకి కడపజిల్లా మహిళా మోర్చ తరపున శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ, అమిత్, జె.పి. నడ్డాకి కూడా కడప మహిళా మోర్చ తరపు నుంచి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభా బాయ్, అంబికా, పల్లవి, కవిత లక్ష్మి, రెడ్డి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి రుణాలకు ఎగబడ్డ నిరుద్యోగులు...!!
### -146 యూనిట్లకు 1355 దరఖాస్తులు
### -సిఫార్సులు ఉన్నవాళ్లకే రుణాలా...

ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్వయం ఉపాధి పథకం కింద రుణాలు మంజూరు చేసేందుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీలకు, మండలాలకు ఆయా కార్పొరేషన్ల ద్వారా యూనిట్లను మంజూరు చేయడం జరిగింది. హిందూపురం మున్సిపాలిటీలో మొత్తం వివిధ కార్పొరేషన్ల ద్వారా 146 యూనిట్లు మంజూరు చేయగా 1355 మంది నిరుద్యోగులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో బీసీ కార్పొరేషన్ కు 120 యూనిట్లకు గాను 1133 దరఖాస్తులు, కాపు కార్పొరేషన్ కింద 11 యూనిట్లకు గాను 149 దరఖాస్తులు, ఈ బీసీ కింద 9 యూనిట్లకు 73 దరఖాస్తులు అందాయి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ సంఘం శ్రీనివాసులు ఆధ్వర్యంలో బ్యాంకర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమకు రుణాలు మంజూరు అవుతాయన్న గంపెడాశతో వందలాదిమంది స్వయం ఉపాధి పథకం కింద రుణాల కోసం దరఖాస్తు చేసుకొని హాజరయ్యారు. పీజీ వరకు చదువుకున్న నిరుద్యోగులు సైతం స్వయం ఉపాధి పథకం కింద రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలకు వచ్చారు.

వందలాదిగా దరఖాస్తుదారులు తరలిరావడంతో మున్సిపల్ కార్యాలయం దరఖాస్తుదారులతో కిక్కిరిసిపోయింది. అధికారులు నామమాత్రంగా ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నవారికి రుణాలు మంజూరవుతాయన్న అభిప్రాయాలను పలువురు నిరుద్యోగులు వ్యక్తం చేశారు. అయితే పలువురు అధికార పార్టీ నాయకులు మాత్రం తమ ప్రమేయం ఏమీ లేదని బ్యాంకర్లు ఎవరికి రుణాలు మంజూరు చేస్తే వారు స్వయం ఉపాధి పథకం కింద యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చని చెబుతున్నారు. ఏది ఏమైనా తక్కువ సంఖ్యలో యూనిట్లు మంజూరు కావడం అధికంగా దరఖాస్తులు రావడంతో అధికార పార్టీ నాయకులకు సైతం స్వయం ఉపాధి పథకం కింద రుణాలు మంజూరు తలకు మించిన భారంగా మారాయన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏ మేరకు స్వయం ఉపాధి పథకం రుణాలు నిరుద్యోగులకు అందుతాయో వేచి చూడాల్సిందే.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677